
తీన్మార్
తెలుగు దినపత్రిక

## మణిపూర్ లో అస్థిత్వ ఘర్షణ

ఈశాన్య రాష్ట్రాల్లో ఒకటైన మణి పూర్ మంటల్లో మండుతోంది. ఆ రాష్ట్రంలో హింస కొత్త కాకపోయినా, ఈసారి జరుగుతున్న ఘర్షణలు స్థానికుల మధ్యనే కావడం ఆందోళన కలిగిస్తోంది. మణిపూర్‌లో 60 శాతం పైగా ఉన్న మెయితీలకూ. 40 శాతం ఉన్న కుకీలు, ఇతర గిరిజన జాతులకూ మధ్య ఇప్పుడు జరుగుతున్న ఘర్షణలు మణిపూర్ అస్తిత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. మణి పూర్‌కి మయన్మార్ సరిహద్దు ఉంది. ఒక్క మణిపూర్‌కే కాక, ఈశాన్య రాష్ట్రాల్లో ప్రధానమైన అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మిజోరంలకు కూడా మయన్మార్ సరి హద్దు ఉంది. మయన్మార్‌లో గిరిజన తెగల వారు మన సరిహద్దు రాష్ట్రాల్లోకి చొచ్చుకుని వచ్చి ఘర్షణలకు కారకులవుతున్నారు. ఇది పాత కథ. ఇప్పుడు మెయితీ తెగ వారు తమను షెడ్యూల్డ్ జాతుల్లో చేర్చాలంటూ ఆందోళన సాగిస్తున్నారు. వారిని ఎస్టీల్లో చేరిస్తే తమకు ప్రస్తుతం లభిస్తున్న సదుపాయాలు ఆగిపోతాయని, లేదా తక్కువ అవుతాయనీ కుకీలు, ఇతర గిరిజన జాతుల వారు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా, విద్యార్థు లు, యువకులు తమ ఉద్యోగావకాశాలు దెబ్బతింటా యని నిరసన వ్యక్తం చేస్తున్నారు. మెయితీల ఉద్యమాన్ని ప్రతిఘటిస్తూ కుకీలు ఆందోళన నిర్వహిస్తున్నారు. వారి కి మద్దతుగా ఐదు విద్యార్థి సంఘాల వారు రంగంలో ప్రవేశించడంతో ఉద్యమం హింసాత్మకంగా పరిణమిం చింది. ప్రభుత్వ వాహనాలనూ, అతిథి గృహాలను ఆందో ళనకారులు దగ్ధం చేస్తున్నారు. ఈ ఘర్షణల కారణంగా 9వేల మందిపైగా నిరాశ్రయులయ్యారు. ఈ ఉద్యమం లో మయన్మార్ గిరిజన తెగలు ప్రవేశించడం ఆందోళన కలిగిస్తున్న అంశం. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్‌సిం గ్ ఉద్యమకారులను శాంతించమని కోరినా ఆయన విజ్ఞప్తిని ఎవరూ ఖాతరు చేయలేదు. పరిస్థితి విషమిస్తుం డటంతో గవర్నర్ పేరిట కనిపిస్తే కాల్చివేతకు ఉత్తర్వులు జారీ చేశారు. మణిపూర్‌లో నాగా, కుకీ గిరిజన వర్గాలు కూడా ఆందోళనల్లో పాల్గొంటున్నాయి. ఇప్పుడు మణిపూర్‌లో జరుగుతున్న ఘర్షణల వంటివి దేశంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్నాయి. స్థానికత అంశం ఎప్పుడూ వివాదాలను రేపుతుంటుంది. మెయితీల మాదిరిగానే మిగిలిన రాష్ట్రాల్లో కొన్ని వర్గాలు ఎస్టీ జాబితాల్లో చేర్చమని ఆందోళనలు జరుపు తున్నారు. రిజర్వేషన్ల ఫలితాలు తమకు దక్కవేమోనని ఎస్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల్లో ఇది ప్రధానమైన సమస్య. గ తంలో అసోంలోకి విదేశీయులు ప్రవేశించారన్న కారణంగా స్థానికులు ఆందోళనలు నిర్వహించారు. ఈ ఆందోళన లు ఉద్యమకారులను నాయకులను చేసింది. ముఖ్యం గా, అసోం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు) నాయకుడు ప్రఫుల్లకుమార్ మహంతా ముఖ్యమంత్రి కాగలిగారంటే వేర్పాటు ఉద్యమ ప్రభావమే. మెయితీలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చవద్దని ఈ జాతుల వారు ఆందోళన సాగిస్తున్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పర్చే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ ఆరోపించా రు. కాగా, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి బిరేన్ సింగ్‌తో సంప్రదిస్తున్నారు. పరిస్థితిని ఎప్పటిక ప్పుడు తెలుసుకుంటున్నారు. అసోం రైఫిల్స్, ఇతర బలగాలను ప్రత్యేక విమానంలో ఇంఫాల్‌కి పంపారు. ఇప్పటికే ముఖ్యమైన ప్రాంతాలను భద్రతాదళాలు తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నాయి. పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించడంవల్ల నిత్యావసరాలు దొరకక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. అయితే, వదంతుల కారణంగానూ, సమాచార లోపం కారణంగానూ ఘర్షణలు దావానలంలా వ్యాపిస్తున్నాయి. మణిపూర్ లో గతంలో జరిగిన అల్లర్లకూ, ఈ ఘర్షణలకూ తేడా ఉంది. బీహార్, తదితర ప్రాంతాల నుంచి వ్యాపారాల నిమిత్తం వచ్చిన వారు స్థానికులను అణగదొక్కుతున్నారన్న అపోహల కారణంగా గతంలో అల్లర్లు జరిగాయి. ఇప్పుడు మణిపూర్‌లో జరుగుతున్న ఘర్షణల వంటివి దేశంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్నాయి. స్థానికత అంశం ఎప్పుడూ వివాదాలను రేపుతుంటుంది. మెయితీల మాదిరిగానే మిగిలిన రాష్ట్రాల్లో కొన్ని వర్గాలు ఎస్టీ జాబితాల్లో చేర్చమని ఆందోళనలు జరుపు తున్నారు. రిజర్వేషన్ల ఫలితాలు తమకు దక్కవేమోనని ఎస్టీ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల్లో ఇది ప్రధానమైన సమస్య. గ తంలో అసోంలోకి విదేశీయులు ప్రవేశించారన్న కారణంగా స్థానికులు ఆందోళనలు నిర్వహించారు. ఈ ఆందోళన లు ఉద్యమకారులను నాయకులను చేసింది. ముఖ్యం గా, అసోం స్టూడెంట్స్ యూనియన్ (ఆసు) నాయకుడు ప్రఫుల్లకుమార్ మహంతా ముఖ్యమంత్రి కాగలి గారంటే వేర్పాటు ఉద్యమ ప్రభావమే. అలాగే, అసోం ప్రస్తుత ముఖ్యమంత్రి బిశ్వ శర్మ కూడా ఉద్యమాల కారణంగానే నాయకునిగా ఎదిగారు. ఈ ఉద్యమాల వల్ల వ్యక్తులు లాభం పొందుతున్నారు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు. అసోం ఉద్యమంలో భాగంగా 80వ దశకంలో నల్లి అనే ప్రాంతంలో ఎంతోమంది మరణించారు. ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఇటు మహంతాతో చర్చలు జరుపుతూనే, మరో వంక ఉద్యమాన్ని అణచివేయడా నికి కఠిన చర్యలు తీసుకున్నారు. సరిహద్దు రాష్ట్రాల్లో చిచ్చు రగిల్చేందుకు చైనా అగ్గి రాజేస్తోంది. మయన్మార్ ని, ఇతర సరిహద్దు దేశాలను ఎగదోసి భారత్‌లో అస్థిర పరిస్థితులను సృష్టిస్తోంది. స్థానికంగా సమస్యలేవీ లేక పోతే పొరుగుదేశాలు ఏమీ చేయలేవు. ఇప్పుడు మణి పూర్‌లో మెయితీలకూ, గిరిజనులకూ మధ్య అనుమా నాలు పెనుభూతమై ఈ ఘర్షణలకు కారణమయ్యాయి. కేంద్ర నాయకులంతా కర్నాటకలో బీజేపీ తరఫున ప్రచారంలో నిమగ్నమైన తరుణంలో మణిపూర్ వర్గాలు ఈ ఘర్షణలకు పాల్పడటం దుర్మార్గమే. దీనిని బట్టి పథకం ప్రకారమే ఆందోళనలను రాజకీయ నాయకులు ప్రోత్సహిస్తున్నట్టుగా కనిపిస్తోంది. హింసాత్మక ఘటనలను అదుపు చేసేందుకు కఠిన చర్యలు తప్పనిసరి.


# సూర్యుడు - భూమి ఒక్కటైనా.... నకిరేకల్ లో కాంగ్రెస్ గెలుపును ఆపలేరు

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వాఖ్య
- రామన్నపేట లో రోడ్ షో....గజమాలతో స్వాగతం పలికిన అభిమానులు
- రాజగోపాల్ రెడ్డి సమక్షంలో భారీగా చేరికలు
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం
- రాజగోపాల్ చేతుల మీదగా బీ ఫామ్ అందుకున్న వేముల
- కోమటిరెడ్డి బ్రదర్స్ వ్యక్తులు కాదు శక్తులు
- ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం





నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): సూర్యుడు – భూమి ఒక్కటైనా నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఎవ్వరూ ఆపలేరని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వాఖ్యలు చేసారు. సోమవారం నాడు రామన్నపేట మండల కేంద్రంలోని గరిక సత్యనారాయణ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు. ముందుగా రామన్నపేట మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. అభిమానులు గజమాల తో సత్కరించారు. అభిమానులు, కార్యకర్తల నడుమ రోడ్ షో నిర్వహించుకుంటూ ఫంక్షన్ హాల్ కి చేరుకున్నారు. ఈ కార్యక్రమాంలో ఏఐసిసి నియోజకవర్గ ఇంఛార్జి గా వచ్చిన పర్వేజ్ కొన్న, కోమటిరెడ్డి రాజగోపాల్, ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అధ్వర్యంలో మందడి ఉదయ్ రెడ్డి, పున్న లక్ష్మీ జగన్మోహన్, మందడి రవీందర్ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎంపీటీసీ మాధురి జ్యోతి, వివిధ స్థాయి





నాయకులతోపాటు సుమారుగా 500 మంది కార్యకర్తలు, అభిమానులు, రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మందడి ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ నేను పార్టీ మారాను తప్ప.. ఒక్క రూపాయికి అమ్ముడు పోలేదని సమ్మేళనం సాక్షిగా కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ప్రమాణం చేసి చెప్తున్నాను అని అన్నారు. మీరు చేస్తే ఒప్పు... మేము చేస్తే తప్పా అని ప్రశ్నించారు. మా కుటుంబం పై మా గ్రామంలో అప్పటికప్పుడు ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేసుకొని మాపై నిందలు వేసి, అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. అనంతరం రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని మెజార్టీ కోసమే కార్యకర్తలు అందరం పనిచేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఆరు గ్యారెంటీ టీఆర్ఎస్ పార్టీ కాఫీ కొట్టారని నకిరేకల్ నియోజకవర్గంలో మహిళ సర్పంచ్ అయిన నన్ను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చాలా ఇబ్బందుల గురి చేశారని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో వేముల వీరేశం ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం జడ్పిటిసి పున్న లక్ష్మీజగన్మోహన్ మాట్లాడుతూ చేరికలు డబ్బులకు అమ్ముడు పోలేదని స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ చేసేటటువంటి సేవలను చూసి పార్టీలో చేరామని తెలిపారు. మందడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మా మీద ఇష్టం వచ్చినట్లు అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని రామన్నపేట బస్టాండ్ ఆవరణంలో మీటింగ్ ఏర్పాటు చేస్తా సిద్ధమా అని ప్రశ్నించారు. పూస బాలకృష్ణ మాట్లాడుతూ నీకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పడటానికి ఇక్కడ ఎవరూ లేరని నిన్ను ఓడించడం ఖాయమని తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శిరిగిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి ఒక



శక్తిని కొనియాడారు. వీరు ముగ్గురు బలమైన శక్తులని అన్నారు. భారీ మెజారిటీతో గెలవబోతున్నట్లు జోష్యం చెప్పారు. అనంతరం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశ మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ స్వాగతం తెలుపుతూ నేను కాంగ్రెస్ పార్టీలో రావడానికి కర్త, కర్మ, క్రియా మొత్తం రాజగోపాల్ రెడ్డి అని ప్రకటించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న వ్యక్తులు కోమటి బ్రదర్స్ అని కొనియాడారు. కార్యకర్తలు కష్టాల్లో ఉంటే కాపాడే శక్తులు కోమటిరెడ్డి బ్రదర్స్ అని అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ను విమర్శించే సూర్యుడిపై ఉమ్మేసినట్టే





అని అన్నారు. అనంతరం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఒక నమ్మకద్రోహిని మండిపడ్డారు. 2018లో ఆయన కోసం మేము ఢిల్లీలో ఎదిరించి, నీకు టికెట్ ఇవ్వకుంటే మేము కూడా పోటీ చేయమని అధిష్టానం పై పోటాపోటీగా టికెట్ తీసుకొచ్చి నిన్ను గెలిపిస్తే మాకు తెలవకుండానే ప్రగతి భవానికి వెళ్లి చర్చలు జరుపుకొని పోయి బిఅర్ఎస్ పార్టీలో చేరవని అన్నారు. గెలిచి పోవడం వల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆగమైపోయారని మండిపడ్డారు. భూమి ఆకాశము ఒకటైన నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని, వేముల వీరేశం గెలిపి లక్ష్యంగా కార్యకర్తలు అందరూ పనిచేయాలని, మా ఇద్దరితోపాటు మా తోడుగా టైగర్ లాగా వేముల వీరేశం తోడయ్యారని అన్నారు. నిన్ను గెలిపించాడానికి అంత చేసినోల్లం



ఓడించడం పెద్ద కష్టమైన పై ఏమీ కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర పరిశీలకులు పర్వేజ్ కొన్న, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, బిసి కార్పోరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి రెడ్డి మల్లా రెడ్డి, మహిళ అధ్యక్షురాలు గాదె శోభారాణి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీటీసీ లు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, రామన్నపేట ఎంపీటీసీ ఎండీ రేహాన్, దుబ్బాక ఎంపీటీసీ మాదురి జ్యోతి, వనం హర్షిని చంద్రశేఖర్, సర్పంచులు గోదాసు శిరీష పృథ్వీరాజ్, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, కడమంచి సంధ్య స్వామి, గుత్త నరసింహారెడ్డి, నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకట రాజారెడ్డి, ఎండీ జమీరుద్దీన్, పున్న రమేష్, నల్ల వెంకట్ రెడ్డి, పూస బాలకిషన్, రామిని రమేష్, గంగుల కృష్ణారెడ్డి, బత్తుల కృష్ణగౌడ్, ఎండీ అక్రమ్, జెల్లా వెంకటేశం, శంబాల వెంకటేశం, కోటా సుధాకర్, సాల్వేరు లింగం, ప్రవీణ్, నోముల ప్రవీణ్, లెంకల ప్రవీణ్, ఎటెల్లి పరమేష్, గంగాపురం శంకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

# గెలిపించే బాధ్యత మీది...అభివృద్ధి బాధ్యత నాది

- వనపర్తి ని సిరులపర్తిగా మార్చాం
- నిత్యం ప్రజల మధ్యలోనే ఉన్నా .. నిరంతరం ప్రజాసేవలోనే ఉన్నా
- 25, 26 వ వార్డు లో జోరుగా ఇంటింటా ప్రచారం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): వనపర్తి ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించే బాధ్యత మీది, వనపర్తిని మరింత వేగంగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. నాకు తెలిసిందల్లా ఒక్కటే ఉన్న సమయంలో ఎంత వేగంగా పని చేస్తే అంత వేగంగా అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. 100 ఏండ్ల వనపర్తి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకు సాగుతున్నామని, చేసే పనిని ప్రజల ముందు పెడుతానని హామి ఇచ్చానంటే ఎన్ని కష్టాలు, ఇబ్బందులు వచ్చిన వెనక్కి అడుగు వేయనని ప్రభుత్వం, ప్రజలను ఒప్పించి పూర్తి చేసే వరకు నిద్ర పోనని అందుకు నిదర్శనం వనపర్తి రోడ్ల విస్తరణ అని అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 25వ, 26వ వార్డులో స్థానిక నాయకులతో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి ఎన్నికల ప్రచారం ను నిర్వహించారు. మంత్రి నిరంజన్ రెడ్డికి ఆయా వార్డులలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యలో ఉండడం నాకు అలవాటు అని ప్రజల కష్టాలను కండ్లరా చూసిన వ్యక్తి ని నేను అందుకే సీఎం కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి పాలమూరు నుండి గులాబీ జెండాను ఎత్తుకుని ప్రతి గ్రామాన్ని తిరిగి కన్నీళ్లు పెట్టుకున్న సందర్భాలు ఉన్నాయని మంత్రి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుని ముందుకు తీసుకుని పోతున్నామన్నారు. మురికి కూపాలకు అడ్డాగా మారినా చెరువులను మినీ ట్యాంక్ బండ్ లుగా మార్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామని ఈ రోజు ప్రజలందరు ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్ చేస్తూ మంచి వాతావరణంను స్వీకరిస్తున్నారన్నారు. దేశంలో తెలంగాణ అభివృద్ధిలో ముందున్నదని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మనం ఎదుర్కొన్నటువంటి సమస్యల్ని ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో మనందరం పరిష్కరించుకున్నామన్నారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి హైదరాబాద్ ఇతర మహనగరాలకు వెల్లిన సందర్భాలు ఉన్నాయని, నిరుపేద విద్యార్థులకు అందని ద్రాక్షల ఉన్న మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. సాగునీటి ని తీసుకుని రావడంతో వ్యవసాయ రంగం అభివృద్ధి చెంది, వలసలు తగ్గిపోవడంతో పాటు వాటి అనుబంధ రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి వివరించారు. నాడు వలసలకు నిలయంగా ఉన్న వనపర్తి నేడు వరి పంటల వనపర్తి గా మారిందని ఈ విషయాన్ని స్వయంగా సీఎం కేసీఆర్ వనపర్తి లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో చెప్పడం జరిగిందని, ఈనాడు ఏ గ్రామం వెల్లిన పచ్చని పంట పొలాలతో భూములన్నీ కనిపిస్తున్నాయని ఇతర రాష్ట్రాల నుండి కూలీలు వస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలన్నదే ప్రజలు ఒక నిర్ణయం తీసుకుని ఉన్నారని వనపర్తి లో గత ఎన్నికలకు మించి భారీ మెజారిటీతో బీఆర్ఎస్ గెలుస్తుందని, రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని మంత్రి ధీమాను వ్యక్తం చేశారు. మంత్రి వెంట జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గ్రంథాలయ జిల్లా చైర్మన్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్లు నందిమల్ల శ్యామ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని కలిసిన కామిటీకారి కృష్ణ



ఆలేరు టౌన్, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణానికి చెందినబిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామిటికారి కృష్ణ గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

# ఎస్సీ ఉపకులాలకు ద్రోహం చేసిన ప్రభుత్వం

- ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి చిందు

భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఎస్సీ 57 ఉపకులాలను ప్రభుత్వం అన్నివిధాలుగా ద్రోహం చేసిందని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి చిందు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి ప్రభుత్వనికి అన్ని విధాలా సహకరిస్తునప్పటికి దళితులకు అందే దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు, ఎస్సీ కార్పొరేషన్ రుణాల పంపిణి, రాజకీయ పదవుల కేటాయింపులో ఎస్సీ ఉపకులాలకు తీవ్ర ద్రోహం చేసి కొంత మంది దళితులకు మాత్రమే లబ్ధి చేకూర్చారని అన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అధికార పార్టీకి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు దళితులలో అత్యంత వెనుకబడ్డ ఎస్సీ ఉపకులాలకు అన్ని అవకాశాల్లో మొదటి ప్రాధాన్యత నివ్వాలని డిమాండ్ చేసారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి**



ములుగు, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శాసనసభ ఎన్నికలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ప్రచార సంబంధిత సభలు, ర్యాలీలు, సమావేశాలు, వాహనాలు అనుమతి తీసుకోవాలన్నారు. అదేవిధంగా వార్తా పత్రికలు, ఈ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, మరియు సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి సంబంధిత అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. 109 ములుగు నియోజకవర్గ పరిధిలో గల 9 మండలాల్లో 7 మండలాలు మరియు వాజేడు,వెంకటాపురం 119 భద్రాచలం పరిధిలో వస్తున్నాయని,ఈ మండలాల పరిధిలో అనుబంధ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు గురించి చేంజ్ అఫ్ లొకేషన్ గురించి, చేంజ్ అఫ్ నోమేన్క్లచర్స్ గురించి, ఐదు కిలోమీటర్ల కంటే దూరంగా ఉన్న ఓటర్ల కొరకు అదనపు పోలింగ్ కేంద్రాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థులు ఎన్నికల నియమావళికి లోబడి ఉండాలని, నామినేషన్ దాఖలు చేసే సమయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి 100 మీటర్ల రేడియస్ లోపు నామినేషన్ దాఖలు చేయు అభ్యర్థితో కలిపి 5 మందికి అనుమతి ఉంటుందని, మొత్తం 3 వాహనాలు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. ఒక్క అభ్యర్థి 4 సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ మాదిగ ఉపకులాల కరపత్రాలు విడుదల



పెబ్బేరు, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): ఉపకులం అయినా బైండ్లహక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో మాదిగ ఉపకులాల విశ్వరూపమహా సభ కరపత్రాలు, పెబ్బేరు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు లో విడుదల చేశారు. ఈ సందర్భంగా బైండ్లహక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాసమోని బాలరాజు బైండ్ల మాట్లాడుతూ మాదిగ ఉపకులాలకు తతా ముత్తాతల కాలంనుండి అన్యాయం జరుగుతుంటే ఏ నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదు స్వాతంత్రం వచ్చి 7దశాబ్దలు గడిచినా ఏ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు పట్టించు కోలేదు ఇది కళ్ళారా చూసి మందకృష్ణ మాదిగ 1994/జులై/27నా ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామం నుండి దండోర ఉద్యమాన్ని ప్రారంబించారు. మాదిగ ఉపకులాలకు జరుగుతున్న అన్యాయం పైన పోరాటాలు చేస్తూనే అంచెలంచెలుగా ఎదిగి ఎమ్మార్పీఎస్ గా మారి ఈ దేశంలో ఈ రాష్ట్రంలో బిసిల పక్షననేకాక అగ్రవర్ణ బీదల పక్షాన నిలబడి పోరాటం చేసి విజయాలు సాధించి పెట్టారు. వృద్దులు వితంతువుల పెన్షన్ 2016రూ"వికలాంగుల పెన్షన్ 3016రూ. గుండెజబ్బు పిల్లలకు ఉచిత ఆపరేషన్ ఈనాడు ఆరోగ్య శ్రీ గా మారింది. 2004 కంటె ముందు ఎస్సీ లోని కొన్ని ఉపకులాలకు కులం సర్టిఫికెట్ ఆర్డిఓ ద్వార ఇచ్చేది ఇప్పుడు తహశీల్దార్ ద్వార జారి చేయబడుతుంది ఎన్ని విజయాలు సాధించిన మందకృష్ణ లక్ష్యం వర్గీకరణ వైపే వర్గీకరణ సాదించెవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదు. కాంగ్రేసు పార్టీ సోనియాగాంధీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి బిల్లు ప్రవేశపెడతామని మాట ఇచ్చి తప్పారు. 2014ఎన్నికలలో బిజెపి పార్టీ నాయకులు కేంద్రంలో మా పార్టీ అదికారంలోకి వచ్చిన 100రోజులలో వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పిస్తాం అని మాట ఇచ్చారు. ఇంకా వర్గీకరణ చేయలే రేపు 11తారికున జరగబోయే మాదిగ ఉపకులాల విశ్వరూప మహా సభకు ఆ నాడు మాటచెప్పిన భారత దేశ ప్రధాని నరేంద్రమోడీ వస్తున్నాడు కాబట్టి రేపు జరగబోయే మాదిగ ఉపకులాల విశ్వరూపమహా సభ చివరి ఘట్టంగ భావించి ఊరు వాడ, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా పట్టణాల ప్రజలు హైదరాబాద్ దద్దరిల్లెలా తరిలి రావలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపిబాబు బైండ్లహక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా ప్రచార కార్యదర్శ గోపిరామకృష్ణ, పెబ్బేరు మండల అద్యక్షుడు జి.బాలపీరు, ఉపాధ్యక్షుడు బి.స్వామి, ప్రదాన కార్యదర్శి బి.రాజు, సహయ కార్యదర్శి జి.మహేష్, కోశాధికారి అర్.విజయ్, కార్యదర్శి అర్.శివ, అర్.సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.వేణుగోపాల్**



ములుగు, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.వేణుగోపాల్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వేణు గోపాల్ మాట్లాడుతూ, తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం (8) దరఖాస్తులు రాగా, అందులో ( 3 ) రెవెన్యూ శాఖ కు, ( 5) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రసూన రాణీ, సి పి ఓ ప్రకాష్, జిల్లా వైద్య అధికారి అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, ఇరిగేషన్ అప్పలనాయుడు, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, పశు సంవర్ధక శాఖ అధికారి విజయ భాస్కర్, డి డబ్లూ ఓ ప్రేమ లత, డీపీఓ వెంకయ్య, డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి అరవింద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రచారంలో హుజుర్నగర్ నియోజకవర్గ దివ్యాంగుడు

**- పొలంపల్లి మహా ఆంజనేయులు**



గరిడేపల్లి, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): మంత్రి జగదీశ్వర్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో హుజుర్నగర్ నియోజకవరం, గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామానికి చెందిన దివ్యాంగుడు పొలంపల్లి మహా అంజనేయులు సూర్యాపేట లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మహా ఆంజనేయులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రధాత మంత్రి జగదీశ్వర్ రెడ్డి అనునిత్యం ప్రజలతో మమేకం అయి ఉంటూ ప్రజల అవసరాలు తెలుసుకొని పరిష్కరించే నాయకుడు అన్నారు. కొందరి నాయకుడిగా కాక అందరి నాయకునిగా ఉన్నాడు 2015 లో తన ఆరోగ్య పరిస్థితి బాగలేక పోవడంతో మంత్రి నీ కలిసి తన బాధను తెలియజేయగా వెంటనే వైద్య పరంగా అదుకోవడమే కాకుండా ఆర్థికంగా చేయుతని అందించి తనకు పునర్జన్మ కల్పించి నా పాలిట దేవుడు అయ్యారన్నారు. ప్రజా సంక్షేమం కోసం పరితపించే జగదీశ్వర్ రెడ్డి లాంటి మహా నాయకుని భారీ మెజార్టీతో గెలిపించి సూర్యాపేట ప్రజలు రుణం తీర్చుకోవాలని శిరస్సు వంచి నమస్కారించాడు. ఈ కార్యక్రమంలో పోనుగోడు గ్రామ భారస అధ్యక్షుడు చామకూరి అంజి, నియోజకవర్గ యూత్ నాయకులు అనంతు కరుణాకర్, సురభి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ పై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే

**- బూడిది భిక్షమయ్య గౌడ్**



రామన్నపేట, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో బిఅర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ అక్రమ సంపాదనతో రాజకీయ నాయకులను సంతలో పశువులను కొనుగోలు చేసినట్టు చేస్తూ రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతున్నారని, ఒక దళిత ఎమ్మెల్యేని ఇబ్బంది పెట్టాలని టికెట్లు ఇప్పిస్తామని నాయకుల దగ్గర కోట్లాది రూపాయలు దండుకొని ఆ డబ్బులతో నకిరేకల్ నియోజకవర్గంలో కొంతమంది నాయకులకు ప్యాకేజీలతో కొనుగోలు చేసి ఇబ్బంది పెట్టాలని చూడడం జరుగుతుంది ఎవ్వరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా నకిరేకల్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం చిరుమర్తి లింగయ్య మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడం పక్కా అని దీనిని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, సింగిల్విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి, జాడ సంతోష్, సర్పంచులు రేఖ యాదయ్య, ఎంపీటీసీలు గొరిగి నరసింహ, ఎండి ఆమీర్, ఉప సర్పంచ్ పొడిచేడు కిషన్, నాయకులు బందెల రాములు, బత్తుల వెంకన్న, సాల్వేరు అశోక్, ఎండి ఇనాయతు, లవణం రాము, బాలగోని శివ, మిర్యాల మల్లేశం, గోదాస్ ప్రవీణ్, ఆవుల నరేందర్, ఆవుల శ్రీధర్, గర్దాస్ విక్రమ్, జాల అమరేందర్ రెడ్డి, జెట్టి శివప్రసాద్, శివరాత్రి కుమార్, చెరుకు ఉపేందర్, బాసాని రాజు, కల్లూరి నరేష్, నల్ల సైదులు, పనస మహేష్, కోసం శీను, గాది రాము, రహన్, గణేష్, శీను, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

**- ప్రభుత్వ వైపు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



ఆలేరు టౌన్, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని ప్రభుత్వ విప్ ఆలేరు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కంది గడ్డ తండా, సారాజిపేట, కొల్లూరు, మదనపల్లి, మంతపురి, టంగుటూరు, గొలనుకొండ, తూర్పు గూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కల్లూరి రామచంద్రారెడ్డి తో పాటు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో చాలీచాలని కరెంటు, ఎరువులతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో పథకాలతో రైతులను ఆనందపరుస్తున్న గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్కు బిజెపికి ఓటు వేస్తే తెలంగాణ చీకటి రాజ్యం అవుతుందని పేర్కొన్నారు. గత పాలకుల పాలనలో ఎడారిగా ఉన్న ఈ ప్రాంతాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా కాళేశ్వరం జలాలు తీసుకొచ్చి చెరువులు, కుంటలు నింపినట్లు తెలిపారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని రైతు రైతులు రైతుబంధు తీసుకుని బిచ్చగాలని రేవంత్ రెడ్డి అహంకార పూరిత మాటలు మాట్లాడుతున్నాడని అలాగే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తివేస్తామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారని ఇలాంటివారు మనకు అవసరమా అని ప్రశ్నించారు. ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తాను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మను మొగ్గులగాని మల్లేష్ గౌడ్, సర్పంచులు కోటగిరి పాండారి, బక్క రాంప్రసాద్, ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గేదపాక నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు ఇండిపెండెంట్ అభ్యర్థిగా శోభన్ బాబు



పాలేరు, నవంబర్ 06తీన్మార్ న్యూస్): పాలేరు నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి పోటీలో నిలవనున్నట్లు హాలవత్ శోభన్ బాబు తెలిపారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు.. కొన్ని ఏళ్ళ నుండి గిరిజనులకు అన్యాయం జరిగిందని, గ్రామాల్లో కనీసం సౌకర్యాలు అందుబాటులో లేవని అయన అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో కనీసం జూనియర్ కాలేజి, డిగ్రీ కళాశాల లేవని, బస్టాండ్ సెంటర్ లేక మహిళలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇలాంటి సమస్యలకు పరిష్కారం దొరకాలంటే స్థానిక గిరిజన బిడ్డనైన నన్ను గెలిపించాలని కోరారు. అలాగే మెజారిటీ ఓట్లు ఎస్సి, ఎస్టి , మైనారిటీలు ఉన్న సరైన ప్రాతినిధ్యం లేదని అన్నారు. ఎమ్మెల్యే గా గెలిపిస్తే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఎస్సి, ఎస్టీ, మైనారిటీ లు తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హాలవత్ సుమన్, శంకర్, వీరన్న, సీతారాములు, ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# ములుగు ఎస్సీ కాలనీని కాపాడుటకు సహకరించండి

**ఎన్హెచ్ఆర్సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యకు విన్నవించుకున్న కాలనీవాసులు**



ములుగు, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ములుగు పట్టణంలోని ఎస్సీ కాలనీవాసులకు గతంలో నిబంధనల ప్రకారం ప్రభుత్వము మరియు ములుగు గ్రామ పంచాయతీ రోడ్లు నిర్మించి డ్రైనేజీ ఏర్పాటు చేసి సకల సౌకర్యాలు కల్పించి ఎస్సీ కాలనీని అభివృద్ధి చేశారు. ఈ క్రమంలో ఈమధ్య కొంతమంది ఈ కాలనీనిఆనుకొని ఉన్న వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రోడ్డు వెడల్పు చేయాలని అందులో ఎస్సీ కాలనీ రోడ్డును వెడల్పు పేరిట కుట్రలు చేస్తూ నిరుపేద దళిత కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ మా దళిత కుటుంబాలను రియల్ వ్యాపారస్తుల కుట్రల నుంచి కాపాడాలని కోరుతూ ఈరోజు జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా ఇన్చార్జి పెట్టెం రాజు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీవాసులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్యను కలిసి వినతి పత్రం అందజేసి మా దళిత కుటుంబాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సర్ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వాస్తవ విషయాలు సేకరించారు. డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ ఈ అంశంపై జిల్లా కలెక్టర్ కి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా దళిత కుటుంబాల జీవితాలతో ఆడుకోవడానికి ప్రయత్నిస్తున్న రియల్ వ్యాపారుల ఆగడాలు చెల్లవని వారికి సహకరించే వారినికూడా న్యాయ స్థానాల ద్వారా లీగల్ గా ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెట్టవలసి వస్తుందని హెచ్చరించారు. దళితుల కుటుంబాల తరపున తప్పకుండా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఎస్సీ కాలనీవాసులు బల్గురి కొమురయ్య, బాల్గురి జనార్ధన్, కోగిల కుమార్, కొగిల ప్రభాకర్, బల్గురీ కిరణ్,బలుగురి సమ్మయ్య, తలగంపల రఘు,చింతా గణేష్,సుడమల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తండాల అభివృద్ధి

**- తండాలను గ్రామ పంచాయతీ లుగా మారాయి**
**- కోతుల కుంట తండాలో ఎన్నికల ప్రచారం**
**- మంత్రి కూతురు డాక్టర్ ప్రతుష**





వనపర్తి టౌన్, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): ఉమ్మడి పాలనలో తండాల అభివృద్ధి కోసం పట్టించుకున్న దాఖలాలు లేవని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తండాలను గ్రామ పంచాయితీ లుగా మార్చడంతో అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేసిందని మంత్రి కూతురు డాక్టర్ ప్రతుష గుర్తు చేశారు. సోమవారం ఖిల్లా ఘనపురం మండలం కోతుల కుంట తండా లో స్థానిక నాయకులతో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తండాకు రూ 2కోట్ల 62 లక్షలు బిటి రోడ్లు, రూ 12 లక్షలతో కమ్యూనిటి కామన్ హాల్స్, రూ 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం, రూ 5 లక్షలతో బోర్ మోటారు, రూ 43 లక్షలతో సిసి రోడ్, రూ 15 లక్షలతో సిసి డ్రైన్ 138 ఇండ్ల కు మిషన్ భగీరథ పనులు, సీఎం గిరి వికాస్ కింద 28 మంది లబ్ధిదారులకు రూ 15 లక్షలతో బోర్ల మోటార్, సంవత్సరం కు ఎస్టీ లకు విద్యుత్ సబ్సి డి కింద రూ 4లక్షల 86 వేలు, వ్యవసాయ పొలాలకు విద్యుత్ సబ్సి డి కింద రూ.64లక్షల 64 వేలు ప్రభుత్వం చెల్లిస్తున్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కిట్టు, గంగ ప్రసాద్, ప్రేమ్ కుమార్, నవీన్ సాగర్, నవీన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# సీతక్క సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన వైఎస్ఆర్టీపీ ముఖ్య నేతలు


**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీతక్క**



ములుగు,నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): సోమవారం వైఎస్ఆర్టీపీ పార్టీకి సంబందించిన జిల్లా ముఖ్య నేతలు ఎండి ఖాదర్ (వైఎస్సార్ టీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ), అసిక బిక్షపతి ములుగు పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శిలు ములుగు కాంగ్రెస్ ఎమెల్యే అభ్యర్థి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతక్క వారిని పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె జయపాల్ రెడ్డి, గుండా బిక్షపతి, అడప తిరుపతి, మాజీ సర్పంచ్ నల్లెల ఆనందం మరియు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలోకి దిగిన దండెం రాంరెడ్డి

**- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు**




ఇబ్రహీంపట్నం, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి దండెం రాంరెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతు 20 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీకి ఒక సిన్సియర్ కార్యకర్తగా పని చేశానని, నా సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీ కార్యక్రమాలు, మీటింగ్ లు, ఉప ఎన్నికల్లో ప్రచారాలు చేసి పార్టీకి ఎక్కువ ఓట్లు తెచ్చాను అన్నారు. పార్టీ అధికారంలో లేకున్నా ప్రతి ఊరు తిరుగుతూ నియోజకవర్గంలో పార్టీని నిలబెట్టాను, పార్టీ సర్వేల ఆధారంగా టిక్కెట్ ఇస్తాం అని చెప్పి చివరి నిమిషం వరకు నా పేరు ఉన్నప్పటికీ కొందరు డబ్బు ప్రభావం చూపించడంతో చివరి నిమిషంలో వేరే వ్యక్తికి 73 ఏళ్లు ఉన్న వ్యక్తికి, పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తికి టిక్కెట్ ఇవ్వడం జరిగిందన్నారు. అందుకే 5,6 రోజుల నుండి నియోజకవర్గంలో పలు గ్రామాలకు వెళ్లి కార్యకర్తలు, ఓటర్లను కలవగా అందరూ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయమని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం అని తెలిపారు. వారి పిలుపు మేరకు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది అని దండెం రాంరెడ్డి అన్నారు.

# ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ లో చేరికల పర్వం

**- కాంగ్రెస్ ఇతర పార్టీల నుండి రోజురోజుకు పెరుగుతున్న చేరికలు**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. బిజెపి జిల్లా కార్యదర్శి, పెద్ద అంబర్ పేట్ సీనియర్ నాయకులు ముసరిగారి రాజు గౌడ్, 30 మంది ముఖ్య అనుచరులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, క్యామ మల్లేష్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. దాద్ పల్లి గ్రామం నుండి కాంగ్రెస్, సిపిఎం పార్టీలకు చెందిన 100మంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేరారు. పీసీ తాండ గ్రామానికి చెందిన 100 మంది యువకులు వివిధ పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ సమక్షం లో సర్పంచ్ రాజు నాయక్, గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేరారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 2వ వార్డు కి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఎరుకల శివ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సుమారు 50 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ సమక్షంలో చేరారు. నాగన్ పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు కొత్తరావుల కృష,లకుమల్ల శ్రీరథన్, కట్ట అజయ్ ల తో పాటు 40 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులుక్యామ మల్లేష్ సమక్షంలో చేరారు. దండుమైలారం గ్రామం నుండి టీడీపీ సీనియర్ నాయకులు, కురుమ సంఘం పెద్దలు రావుల జంగయ్య తో పాటు 10 మంది బీఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేరారు.

# మంత్రి నిరంజన్ రెడ్డి విజయం ఖాయం

**- 125 మంది కాంగ్రెస్ నాయకులు, మైనార్టీలు చేరిక**

**- నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి**





వనపర్తి టౌన్, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి ప్రతి రోజు నిత్యం వందల మంది నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు పక్కా అని నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పెద్దమందడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలకు చెందిన 125 మంది కాంగ్రెస్ నాయకులు, మైనార్టీలు జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో స్వల్ప తేడాతో ఓడిపోయిన ఎక్కడ నిరాశ చెందకుండా ప్రజల మధ్యలోనే ఉంటూ ఎన్నో అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి ని గమనించిన ప్రజలు 2018లో బారి మెజారిటీ ఇచ్చారని వచ్చిన అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి మీ కండ్ల ముందు ఉంచారని ఆయన వివరించారు . గత ఎన్నికల కన్నా మించి భారీ మెజారిటీని మంత్రి నిరంజన్ రెడ్డికి అందించి అభివృద్ధి లో మీరంతా భాగస్వాములు కావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ హామీలు ఇచ్చే కేసీఆర్ ను ఓడించాలి:డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**- వలసవాదుల నుంచి సిర్పూర్ గడ్డను విముక్తి చేయాలి**



కాగజ్ నగర్, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): వచ్చే ఎన్నికల్లో బోగస్ హామీలతో మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు సిద్ధమైన కేసీఆర్ ను ఓడించి బీఎస్పీకి పట్టం కట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కాగజ్ నగర్ మండలంలోని లైన్ గూడ, రాయినిగూడ, మారేపల్లి, అలీగూడ కాగజ్ నగర్ పట్టణంలో పలు బస్తీల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రాణహత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు తరలి వెళ్లడానికి ఎమ్మెల్యే కోనప్ప కారణమని ఆరోపించారు. తన స్వలాభం కోసమే ఈ ప్రాంతం నుంచి ప్రాజెక్టు తరలిపోయినా ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదన్నారు. కేసీఆర్ నియంత పాలనలో గోదావరి, ప్రాణహిత జీవనదులున్న ఉమ్మడి ఆదిలాబాద్ ఎడారిగా మారిందన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం త్యాగాలు చేసింది అత్యధికులు బహుజనులేనని, భోగాలు మాత్రం కేసీఆర్ కుటుంబానికి దక్కాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లోహొసిర్పూర్ గడ్డను వలస వాదుల నుంచి విముక్తం చేసే దాకా విశ్రమించేది లేదన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీళ్లు ఇస్తానన్నహొకేసీఆర్ హామీ అటకెక్కిందని విమర్శించారు. తాగునీటి కోసం ఆదివాసీ గూడెం ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందన్న ఆయన కాలనీల్లో సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా కౌటల మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ సభ్యులు రత్నం భవుజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంటెంకీ ప్రకాష్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ పర్యటనలో ఆయన వెంట బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్,రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి అసెంబ్లీ అధ్యక్షులు డోకే రాజన్న,ముస్తఫీజ్ హుస్సేన్, తన్నీరు పోచం, షబ్బీర్ హుస్సేన్,గౌతమ్, ముక్తార్ సీతానగర్ ఎంపీటీసీ జాముని మహేష్, నక్క మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వరూప మహాసభ విజయవంతం చేయండి



నేరేడుచర్ల, అక్టోబర్ 06(తీన్మార్ న్యూస్): మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విశ్వరూప మహాసభ కార్యక్రమంలో భాగంగా ఏబిసిడి వర్గీకరణ చట్టబద్రత కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తూ నవంబర్ 11వ తారీఖున చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ పర్యటన గ్రామంలో విజయవంత చేయాలని అనుబంధాల సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడవల్లి చంద్రయ్య మాదిగ, మండల టౌన్ కన్వీనర్ ఇంజమూర్ పున్నయ్య మాదిగ, మండల కన్వీనర్ ఎడవల్లి అరుణ్ మాదిగ, మండల నాయకులు ఉబ్బ పెల్లి సైదులు మాదిగ, నేరేడుచర్ల మండలాలలో మండలంలో దాసారం, ముకుందపురం, కల్లూరు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. పలు గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు నగరికంటి దానియేలు, రాకేష్, హుస్సేను, లక్ష్మయ్య, గజగంటి సుదర్శన్, పాతకోటి అర్జున్, ఉప్పెల్లి ప్రవీణ్, పల్లె నాగయ్య, శీను, అన్ని గ్రామాల పెద్దలు, ఎమ్మార్పీఎస్ మహిళా కార్యకర్తలు, విద్యార్థి విద్యార్థులు, మేధావులు, అందరూ పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ విజయవంతం చేసి విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుకున్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వస్తుంది

**- ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి**







నేరేడుచర్ల,నవంబర్ 06(తీన్మార్న్యూస్): నేరేడుచర్ల,గరిడేపల్లి మండలా లలో విస్తృత స్థాయి సమావేశం కాంగ్రెస్ మండల స్థాయి మరియు నేరేడుచర్ల మున్సిపాలిటీ బూత్ వార్డు స్థాయి విస్తృత సమావేశం హాజరైన ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించి తర్వాత మాట్లాడుతూ, తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వస్తుంది ఆరు గ్యారెంటీలు పథకం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుంది, బడుగు బలహీన వర్గాల మహిళలు, రైతులు, నిరుద్యోగులు న్యాయం జరుగుతుం దని, ప్రజలకు కేసిఆర్ ప్రభుత్వం 9 సంవత్సరాల అధికారం అవినీతి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ రాహుల్ గాంధీ, మన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కెసిఆర్ప్రభుత్వం నిరుద్యోగులకు మరియు ప్రజలకు అన్యాయం చేస్తుం ది జరగబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారు. ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల, గరిడేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులు, టౌన్ కౌన్సిలర్లు, గ్రామ అధ్యక్షులు, వార్డు సభ్యులు, మరియు నేరేడుచర్ల టౌన్ కాంగ్రెస్ నాయకులు మహిళలు, యూత్ లీడర్, తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా దత్తాయపల్లి

**- రూ 12 కోట్లతో ఖాన్ చెరువు కాలువ పనులు**

**- 10 వేల ఎకరాలకు అందనున్న సాగునీరు**

**- జోరుగా గ్రామంలో ఎన్నికల ప్రచారం**

**- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజశ్విని**



వనపర్తి టౌన్, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కృషి వల్ల వేగవంతంగా అభివృద్ధి దిశగా దత్తాయపల్లి గ్రామం ముందుకు వెళుతున్నదని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. సోమవారం ఉదయం వనపర్తి మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామంలో కూతురు తేజశ్వని, స్థానిక నాయకుతో కలిసి ఆమె ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంజి కెఎల్ఐ ద్వారా రూ 12 కోట్లతో ఖాన్ చెరువు కాలువ పనులు ప్రారంభం అయ్యాయని పనులు పూర్తి అయితే అంజన గిరి, ఖాసీం నగర్, దత్తాయపల్లి, దత్తాయపల్లి తండా, సవాయి గూడెం, కిష్టగిరి, పెద్ద గూడెం తండా, పెద్ద గూడెం, గ్రామాలకు సంబంధించి దాదాపు 10 వేల ఎకరాల కు సాగునీరు అందుతాయని ఆమె వివరించారు. దత్తాయపల్లి గ్రామంలో 368 రైతులకు రైతుబంధు అందిస్తున్నామని, రూ 7 లక్షల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను 25 మందికి, 57 మంది కి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రూ 18 లక్షల 75 వేలతో పంచాయతీ రోడ్ నుండి దత్తాయపల్లి వరకు రూ 5 లక్షలతో వాల్మికి కమ్యూనిటి హాల్ నిర్మాణం, రూ 10 లక్షలతో స్లాబ్ కల్వర్టుల నిర్మాణం, రూ 38 లక్షల 65 వేల తో 8 సిసి రోడ్లను, రూ 12 లక్షల 88 వేల తో సబ్సిడీ స్పీకర్లు డ్రిప్పులను అందచేయడం జరిగిందన్నారు. రూ 35 లక్షలతో చిన్న తండా వరకు బిటి రోడ్డు ను పూర్తి చేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లా పార్టీ శిక్షణ తరగతుల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి వనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు కే మాణిక్యం, వనపర్తి మండల యూత్ అధ్యక్షుడు చిట్యాల రాము, మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి దేవేందర్, నాయకులు మాధవరెడ్డి శంకర్ నాయక్, సుదర్శన్ రెడ్డి, కురుమూర్తి, మహిళలు శారద, మధులత, సరస్వతి, కొమ్ము లక్ష్మి, సాయిలీల గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు పూర్తి చేయాలి

**- కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా ఆదేశాలు జారీ**




భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులను వెంటనే పూర్తి చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సెక్టార్ ఆఫీసర్లను ఆదేశించారు. సోమవారం నాడు ఆయన 94- భువనగిరి, 97- ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన 64 మంది సెక్టార్ అధికారులకు విధులు, బాధ్యతలపై జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని సెక్టార్ల వారిగా పోలింగ్ స్టేషన్లలో త్రాగునీరు, ర్యాంపులు, విద్యుత్ సౌకర్యం, వెబ్ కాస్టింగ్ కోసం అవసరమైన త్రీ పిన్ సాకెట్ల ఏర్పాటు, ఫాన్స్, టాయిలెట్స్, ఫర్నీచర్, టెంట్ ల ఏర్పాట్లపై విపులంగా సమీక్షించారు. ఇంకా మిగిలిపోయిన పనులను త్వరిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రూట్లపై అవగాహన ఉండాలని, పోలింగ్ స్టేషన్లలో నెంబరు, నియోజక వర్గం నెంబరు సూచిస్తూ పెయింటింగ్ పనులు చేయడం జరిగిందని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉంటే వెంటనే పెయింటింగ్ పూర్తి చేయించాలని ఆదేశించారు. 80 సంవత్సరములు నిండిన వారికి, దివ్యాంగులకు 12డి ఫారముల పంపిణీ చేయడం జరుగుతున్నందున ఇంకా అందని వారు ఉంటే గుర్తించి ఉంటే వెంటనే పంపిణీ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ రోజు జరిగే పోలింగ్ విధానంపై, ఇవిఎం యంత్రాలపై, సీలింగ్ చేసే విధానంపై, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఇచ్చే ఫారములు, కవర్స్, మెటీరియల్స్, మాక్ పోల్ విధానంపై, మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు సందర్శించినప్పుడు చేపట్టిన ఏర్పాట్లపై వారిపై వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, సెక్టార్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కోటయ్యమృతి వికలాంగుల ఉద్యమానికి తీరని లోటు

**- వనం ఉపేందర్**



రామన్నపేట, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పి.ఆర్.డి) రామన్నపేట మండల నాయకుడు బొడ్డుపల్లి కోటయ్య నిదాన పెల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో మృతి చెందగా ఎన్.పి.ఆర్.జి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ పూల మాల వేసి సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటయ్య మృతి వికలాంగుల ఉద్యమానికి తీరని లోటు అన్నారు. ఆర్థిక స్థోమత లేని కోటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిధాన్ పల్లి గ్రామ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, గ్రామ కార్యదర్శి బి.యాదయ్య, జయమ్మ, ప్రభుదాస్, నాగార్జున, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- 50 ఏళ్లలో కానీ పనులు మన ప్రభుత్వంలో అయ్యాయి**

**- వివిధ పార్టీల నుండి భారీగా చేరికలు**

హనుమకొండ, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా బిఆర్ఎస్స్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ గుడిసె వాసుల సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ గుడిసె వాసులతో అనుబంధం ఇప్పటిది కాదని గత కొన్ని ఏళ్ల నుంచి ఈ అనుబంధం ఉందన్నారు. అవసరం ఉన్నప్పుడు అండగా ఉండాలని గుడిసే వాసుల సమస్యలపై గత ప్రభుత్వాలపై పోరాటం చేశాను అన్నారు. ఇప్పుడు ఎప్పుడూ వారికి అండగా ఉ ంటానన్నారు. గుడిశవాసులకు పట్టాలి ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వాన్ని అన్నారు. గుడిసెలు వేసుకున్న టువంటి ప్రాంతంలో వారు ఇబ్బందులు పడకుండా రోడ్లు,లైట్లు, డ్రైనేజీ మరియు త్రాగునీటి వసతి సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి గురుషవాసులకు సకల సదుపాయాలు కల్పించడంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు కూడా స్పందించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానన్నారు. కార్పొరేటర్ గా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంతో గుడిసె వాసుల కోసం వారికి తోడుగా పోరాటం



చేసిన ఘనత మా సోదరుడు ప్రణయ్ భాస్కర్ తర్వాత నేను చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అనేక గుడిసే వాసులు ఉన్నారని, వారి పిల్లల భవిష్యత్తు కోసం వారు ఉన్నత విద్య చదవడానికి నా వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. కొంతమంది విద్యార్థులు ఐఐటి,నీట్ లలో సీటు సాధించి ఇంజనీరు డాక్టర్లు చదివేటువంటి తరుణంలో ఆర్థిక సమస్యలు ఉంటే వారికి నా వంతు సహాయంగా నాకు వచ్చిన జీతాన్ని కూడా ఇచ్చానని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో కాంగ్రెస్ హయాంలో 50 ఏళ్ల నుంచి కాని పనులను కూడా ఇప్పుడు జరిగాయని ఆ విధంగా గుడిసె వాసుల ఎదుగుదల కోసం ఎక్కడ ప్రయత్న లోపం లేకుండా ప్రయత్నం చేసి కేసీఆర్ ను కూడా ఇక్కడికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. కరోనా కష్టకాలంలోనూ, వరదలు వచ్చినప్పుడు మూడు నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులను ఇవ్వడమే కాకుండా వారి



యొక్క ఆర్థిక స్థితిగతులను బట్టి సహాయాన్ని చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా వారు ఏ కష్టంలో ఉన్నప్పుడైనా వారికి అండగా ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే ఒక కుటుంబ సభ్యుడిగా మెదిలానన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి గురుసే వాసులు సుమారు 100 మందికి పైగా కాంగ్రెస్, బిజెపి, సిపిఎం పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారిని పార్టీ కండువా కప్పి, పార్టీలోకి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కారు ఉపేందర్, గౌరవ సలహాదారు సిరబోయిన కరుణాకర్, ప్రధాన కార్యదర్శి బోట్ల కుమారస్వామి, కోశాధికారి ఎర్ర చంద్రమౌళి, ఉపాధ్యక్షులు ఏసబోయిన శ్రీనివాస్, సురేందర్, నాయకులు సమద్, వనమాల, రాజశేఖర్, బిక్షపతి, హస్సేన్ బి, శ్రీలత తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా బొట్ల సంజీవ నియామకం



మోటకొండూర్, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా చందేపల్లి గ్రామనికి చెందిన బొట్ల సంజీవ ఎన్నికయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి బొట్ల సంజీవ కు నియామక పత్రాన్ని అందించారు. మండల కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా ఎన్నికైన బోట్ల సంజీవ కు మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగరాజు మహేష్, మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు కందారపు కిష్టయ్య, చందేపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మరియు గౌడ సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీశైలం గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు గంగరాజు రాములు, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు చెంగోజు శ్రీకాంత్, తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణలో రాజకీయ పార్టీలకు ఆఫర్ ఇచ్చిన గౌడులు

**- తొమ్మిది డిమాండ్లతో కూడిన మేనిఫెస్టో**

**- పరిష్కారానికి ముందుకు వచ్చిన పార్టీకే గౌడ సంపూర్ణ మద్దతు**

**- ఏకగ్రీవ తీర్మానాలు అంగీకరించిన గౌడ్ లు**

**- విడుదల చేసిన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**









భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): తెలంగాణలో అన్ని రాజకీయ పార్టీలకు గౌడులు ఆఫర్ ఇచ్చారు. 9 డిమాండ్ల తో కూడిన మేనిఫెస్టో ను విడుదల చేసారు. సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం నాడు భువనగిరి జిల్లా కేంద్రంలోని హెూటల్ వివేరా లో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఘనగాని సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో గీతా కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలు వారి సంక్షేమం, అభివృద్ధికి కాంక్షిస్తూ రాబోయే ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే మా డిమాండ్లను బేసరత్తుగా అంగీకరించి మేనిఫెస్టోలో ఉంచినటువంటి సమస్యలను పరిష్కరించడానికి ఏ పార్టీ అయితే ముందుకు వస్తుందో అట్టి పార్టీకి మా సంఘం యొక్క సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గీత కార్మికులు ఏకగ్రీవ తీర్మానంతో మద్దతు ఇచ్చి గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన మా ఉద్యమం పోరాటము నిరంతరంగ నిర్వహించి మా హక్కులు సాధించుకునే వరకు విశ్రవించబోమని అన్ని రాజకీయ పార్టీలకు మా గీత కార్మిక సమస్యలను డిమాండ్లను క్షుణ్ణంగా పరిశీలించి మా మద్దతు స్వీకరించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఘనగాన సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి పరుశురాములు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాడగోని బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు కోల లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి అంజన్న గౌడ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిశాల రమేష్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్, భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుండాల యాదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**డిమాండ్‌లు..:**

**1).** గీతా పారిశ్రామిక సొసైటీకి జీవో నెంబర్ **560** ప్రకారం ఐదు ఎకరాల నుంచి పది ఎకరాలకు పెంచి తాటి, ఈత, ఖర్జూర, మొదలగు చెట్లను నాటించి, వాటికి విశిష్టత ఏర్పాటు చేసి వసతులు ఏర్పాటు చేయాలి.

**2).** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సర్వాయి పాపన్న గుట్టలను కోటను తదితర ఆస్తులు ప్రభుత్వం కాపాడుతూ వ్యాపారుల చేతుల్లోకి పోకుండా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలి.

**3).** గీత కార్మికులు ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి కింద పడితే వారి కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియా రూ.**10** లక్షల రూపాయలు గాయపడి వికలాంగుల మారిన వారికి రూ.**5** లక్షల రూపాయలు ఎటువంటి నిబంధన లేకుండా అందించాలి.

**4).** గీత కార్మికులందరికీ ప్రమాదం నుండి రక్షించేందుకు కల్లు తరలించడం కొరకు కూల్ బాక్స్ తో కూడినటువంటి బైకులు అందించాలి.

**5).** పల్లె ప్రాంతాలలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయాలు నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను అరికట్టాలి.

**6).** అన్ని జిల్లాలలో, మండల కేంద్రంలో నీరా కేఫ్ లు ఏర్పాటు చేసి సొసైటీలకు అప్పగించాలి.

**7).** వివిధ రకాల సహకార సొసైటీ తరహాలో గీత కార్మికుల ఓట్లతో మండల జిల్లా స్థాయి సంఘం ఏర్పాటు చేసి గౌడ కార్పొరేషన్ చైర్మన్ పద్ధతి ప్రవేశపెట్టాలి. ప్రతి మండల స్థాయి నుండి డైరెక్టర్లను నియమించాలి.

**8).** సైదాపూర్ గుట్టలు, సర్వాయి పాపన్న కోటలు, కరీంనగర్, హనుమకొండ మరియు సిద్దిపేట జిల్లాలో విస్తరించి ఉన్న సహజ సంపాదన ప్రభుత్వం కాపాడుతూ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలి.

**9).** దళిత బంధు మాదిరిగా అర్హులైన గీత కార్మిక కుటుంబాలకు రూ.**10** లక్షల రూపాయల గౌడ బంధు ఆర్థిక సాయం అందజేయాలి.

# మృతుల కుటుంబాలకు పరామర్శ



**- నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి**

వనపర్తి టౌన్, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని 14 వ వార్డులో రఘు, 21వ వార్డ్ మద్దిలేట్టి, 7వ వార్డు దండు యాదగిరి లు అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి ఆయా వార్డుల కౌన్సిలర్లు పుట్ట పాకుల మహేష్, నక్క రాములు నాయకులతో కలిసి ఆయన మృతుల కుటుంబాలను వేరువేరుగా పరామర్శించారు. మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీ చైర్మన్ గట్టు యాదవ్, ఆయా వార్డుల నాయకులు తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో బీఎస్పీ అభ్యర్థి మేడి



చిట్యాల, నవంబర్ 06(తీన్మార్ న్యూస్): మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి బిఎస్పి పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు జోగు శేఖర్, శ్రీకాంత్, తేజ్, మల్లేష్ బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు



యాదగిరిగుట్ట, నవంబర్ 06 (తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గం, రాజాపేట మండలం, నరసాపురం, జాల, సింగారం గ్రామాల నుండి అదేవిధంగా బొమ్మలరామారం మండలం పలు తండాల నుండి 300 మంది కాంగ్రెస్,బిజెపి పార్టీల నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గులాబీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ సంక్షేమ పథకాల గురించి వివరించా రు. అనంతరం రాజాపేట, బొమ్మలరామారం మండల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి, గుంటి మధుసూదన్ రెడ్డి, సట్టు తిరుమలేష్, ఎర్రగోగుల జస్వంత్, ప్రమోద్ సింగ్, కర్ల కరుణాకర్ రెడ్డి, రామిల్ల నరేందర్, ఎర్రగోగుల రాజు మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో నిజమైన యుద్ధం





జవహర్ నగర్, నవంబర్ 06(తీన్మార్ ప్రతినిధి): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ జవహర్ నగర్ లోని భూములను కబ్జాచేయడానికి మంత్రి మల్లారెడ్డి మరియు అతని కార్పొరేటర్లు రెడీగా ఉన్నారని, ఇక్కడ భూములను ప్రజలను కాపాడుకోవాలని స్థానిక కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. మేడ్చల్లో వజ్రేష్ యాదవ్ అయినా నన్ను గెలిపించి మంత్రి మల్లారెడ్డి ను తరిమి కొట్టాలని మేడ్చల్ నియోజకవర్గ ప్రజలనువేడుకున్నారు. మంత్రి మల్లారెడ్డిపై, బిఆర్ఎస్‌పార్టీ పైన ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, యువతను ఎంతో మోసం చేసిందని ఉద్యోగాలు ఇస్తామని పేపర్లు లీకులు చేసి నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీలో చేరిన యువకులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, కార్పొరేటర్ నిహారిక గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, అనంతలక్ష్మి, సదానంద్, కాగిత రాజు యాదవ్, వేణు, సంతోష్, సాయిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# సెస్ బకాయిలు చెల్లించాలి

శ్రీకాకుళం : జిల్లాలోని ప్రభుత్వ శాఖలు కార్మిక శాఖకు చెల్లించాల్సిన సెస్ బకాయిలను తక్షణమే చెల్లించేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.రాజేశ్వరి అన్నారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యాక్ట్, వెల్ఫేర్ సెస్ యాక్టు, వెల్ఫేర్ సెస్ రూల్స్‌పై జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం ఆర్‌డిఒ బి.శాంతి అధ్యక్షతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై చట్టాల్లోని నిబంధనల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వేతర భవన నిర్మాణాలు, కట్టడాల్లో ప్రభుత్వానికి ఒక శాతం సెస్ చెల్లించాల్సి ఉన్నా, కొన్ని శాఖలు ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. సెస్ చెల్లించని వారు అపరాధ రుసుము కూడా చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. జిల్లాలో రూ.1,12,47,496 సెస్ చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.49,10,654 చెల్లించినట్లు వివరించారు. మిగిలిన బకాయిలను వెంటనే చెల్లించేలా అధికారులు దృష్టిసారించాలన్నారు.కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎస్.డి.వి ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రభుత్వేతర భవన నిర్మాణాలు, ఇతర కట్టడాలన్నీ నమోదు కావాల్సి ఉందన్నారు. జిల్లాలో చాలా నిర్మాణాలున్నా నాలుగు వేల భవనాలు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ప్రతి కట్టడంలో ఉపయోగించే కార్మికుల్లో వారి సంక్షేమం కోసం ఒక శాతం సెస్ ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికులూ నమోదు చేసుకోవాలన్నారు.

# మడ అడవులకు రక్షణ కరువు

కాకినాడ : సముద్ర తీరం కోతకు గురి కాకుండా కాపాడడంలోనూ, ఎన్నో రకాల జలచరాలకు ఆశ్రయం ఇవ్వడంలోనూ, ప్రకృతి సమతుల్యతను కాపాడడంలోనూ కీలక పాత్ర వహిస్తున్న మడ అడవులకు రక్షణ కరువైంది. కొందరు రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలు, అక్రమార్కుల స్వప్రయోజనాలు, అధికారుల నిర్లక్ష్యం వెరసి వాటి సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. సహజంగా ఏర్పడి, విస్తరించిన ఈ మడ అడవులు జిల్లా తీరప్రాంతానికి రక్షణ కవచంలా ఉన్నాయి. వీటిని సంరక్షించాలని, ఎన్‌జిటి ఆదేశాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా 2020లో కాకినాడ నగరంలో సుమారు 31 వేల మందికి ఇళ్ల స్థలాల కోసం దుమ్ములపేటలో యాంకరేజ్ పోర్టుకు చెందిన 116 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి రూ.16 కోట్లు ఖర్చు చేసి ఈ స్థలాలను చదును చేశారు. అక్కడ మడ భూములున్నాయని, వాటిని ధ్వంసం చేసి మట్టి వేస్తున్నారని పర్యావరణవేత్తలు అప్పట్లో జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేశారు. 2020 మేలోనూ, 2021 జూన్‌లోనూ చెన్నరు నుంచి వచ్చిన ఎన్‌జిటి నిపుణులు శాటిలైట్ చిత్రాల ఆధారంగా చదును చేసిన మొత్తం భూమిలో 58 ఎకరాలను మడ భూములుగా తేల్చారు. నరికేసిన మడ చెట్లను తిరిగి పునరుద్ధరించాలని, మడ భూములను యథాస్థితికి తీసుకురావాలని 2022 సెప్టెంబరు 28న ఎన్‌జిటి ఆదేశాలు ఇచ్చింది. అధికారుల తప్పును ఎత్తి చూపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.5 కోట్ల జరిమానావిధించింది.ఎన్‌జిటి ఆదేశాల మేరకు చదును చేసిన స్థలంలో మొత్తం మట్టిని తొలగించి మడ భూములను యథాస్థితికి తేవాల్సి ఉంది. ఇవేమీ పట్టించుకోకుండా కప్పి ఉంచిన మట్టిపైనే మొక్కలను నాటారు.దాదాపు పది వేల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నామంటూ అధికారులు ఎన్‌జిటికి నివేదిక ఇచ్చారు. వాస్తవానికి నాటిన మొక్కల్లో 50 శాతానికిపైగా ఎండిపోయి దర్శనమిస్తున్నాయి. గోదావరి పాయల నుంచి వచ్చే మంచినీరు, సముద్రం నుంచి వచ్చే ఉప్పునీరు సహజ సిద్ధంగా కలిసే చోట మాత్రమే మడ మొక్కలు పెరుగుతాయని పర్యావరణవేత్తలు అంటున్నార.

# విద్యార్థులకు సామాజిక బాధ్యత పెంచాలి

అనంతపురం: సాంకేతిక విద్యార్థులకు సామాజిక బాధ్యతనూ పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి సూచించారు. జెఎన్‌టియు విసి కాన్ఫరెన్స్ హాలులో సాంకేతిక విద్యార్థులు సమాజ అభ్యున్నతికి గ్రామాలకు వెళ్లి ఏవిధంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలన్న అంశాలపై వర్చువల్‌సమావేశాన్ని విసి రంగజనార్ధన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక బాధ్యత కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమాజ అభ్యున్నతిలో విద్యార్థుల పాత్ర ఎక్కువగా ఉంటుందన్నారు. సమాజం పట్ల వారి బాధ్యతను గుర్తెరిగి సమాజ సేవా ధక్పథం అలవరుచుకునేలా చేయవలసిన బాధ్యత ఆధ్యాపకులపై ఉందన్నారు.

# మనిషి ఎదుగుదలలో పాఠశాల విద్య కీలకం

మనిషి ఎదుగుదలలో పాఠశాల విద్య కీలకమైనది. అందుకే దీనిని సాధారణ విద్యగా భావించి ప్రతి ఒక్కరూ పాఠశాల విద్యను అభ్యసించాలని, అనేక దేశాలు పాఠశాల విద్యను చట్టబద్ధం చేశాయి. 'అందరికీ విద్య'ను సార్వత్రికం చేశాయి. అయితే దురదృష్టవశా త్తు కరోనా మహమ్మారివల్ల అనేక రంగాలతోపాటు విద్యారంగం కూడా సంక్షోభానికి గురైంది. పాఠశాల విద్యలో ప్రధానంగా పిల్లల మౌలి క సామర్థ్యాలు అనగా చదువగలగడం, అర్థం చేసుకోవడం, సొంతంగా రాయగలగడం, చతుర్విధ ప్రక్రియలు చేయగలగడం వంటివి కనిష్ట స్థాయికి పడిపోవడం ఆందోళనకు గురిచేసింది. ఇలాంటి సంక్షోభిత వాతావరణంలోనే ప్రారంభమైన 2021-22 విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యాశాఖ 'అభ్యసన పునరుద్ధరణ' కన్నా పాఠశాలలు సక్రమంగా నడవడం, విద్యార్థులను బడులకు రప్పించడం, తమ పిల్లలను తల్లిదండ్రులు బడులకు పంపడం పట్ల నమ్మకం పెంపొందించడం మీద దృష్టిపెట్టింది. ఈ క్రమంలోనే 2022 జనవరిలో కరోనా మూడవసారి 'ఒమిక్రోన్' పేరుతో విరుచుకపడడం పరిస్థితిని మళ్ళీ మొదటికి తెచ్చింది. ఈ సమయంలోనే దార్శనికుడు, సందర్భోచిత, సమయానుకూల చర్యలు చేపట్టే ధీరోదాత్తుడు అయిన మన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు 1 నుంచి 8వ తరగతి వరకు ప్రభు త్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించడం, మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపర్చడం కోసం 'మన ఊరు-మన బడి'/'మన బస్తీ-మన బడి' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల ముఖచిత్రాన్ని మార్చి, పునర్వైభవ స్థితికి చేర్చడానికి శ్రీకారం చుట్టడం 'చీకట్లో దీపం'లాగా అనిపించింది. ఇందుకనుగుణంగా ద్వి భాష అనగా ఆంగ్ల, మాతృభాషతో కూడిన వాచకాల రూపకల్పన జరిగింది. విశ్వవిద్యాలయం సహకారంతో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణాసంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు 5 వారాల పాటు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. 2021 నవంబర్‌లో 'పిల్లల అభ్యసన స్థాయుల'గురించిన జాతీయ సర్వే, ప్రథం సంస్థ నిర్వహించిన సర్వేలు విద్యార్థుల అభ్యసనస్థాయిలు అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని ప్రకటించడం గమనార్హం. కానీ 2022-23 విద్యాసంవత్సరం ముగిం పు రోజైలైన ఏప్రిల్ 22,24 తేదీల్లో వికారాబాదు, ఆసిఫాబాదు జిల్లాల్లో, పాఠశాలల సందర్శన అనంతరం కలిగిన అనుభూతుల నేపథ్యం లో గుండెలోతుల్లోంచి వచ్చిన అభిప్రాయాలను పంచుకోవాలని అనిపించింది. అడవిమధ్య, అందమైన ప్రకృతి మధ్యలో ఉన్న ఒక కుగ్రా మం 'సావర్‌ఖేడా'. అసిఫాబాదునుంచి 25 కి. మీ. దూరంలో 'ఖెరిమెరి'కి వెళ్ళే ప్రధాన రహదారి



నుంచి 5కి.మీ. దూరంలో రోడ్డు సౌకర్యం కూ డా పూర్తిగాలేని గ్రామం అది. ఏప్రిల్ 24న ఆ గ్రామంలో కల్మషంలేని స్వచ్ఛమైన ప్రజల మ ధ్య చిన్నారుల ఆటపాటలు, చదువు సంధ్యల ప్రదర్శనకు 'సర్కారు బడి' వేదికగా నిలిచింది. 150 మంది విద్యార్థులతో కళకళలాడుతున్న సర్కారుబడి 'సావర్ ఖేడా' ప్రాథమిక పాఠశా ల. ఆ బడి ప్రధానోపాధ్యాయుడు 'కదెర్ల రంగయ్య'. ఆయన స్వతహాగా విధి నిర్వహణకు కం కణబద్ధుడు. 'రంగయ్య' సారుకు, 'తొలిమెట్టు' కార్యక్రమం 'వెదుకుతున్న తీగ' కళ్ళ ముందు కనిపించినట్టు ఒక స్పష్టమైన లక్ష్యంతో తన విద్యార్థులను తీర్చిదిద్దడానికి తోడ్పడ్డది. ఏప్రిల్ 24న పాఠశాల చివరిదినం. సావర్‌ఖేడా గ్రామంలో సాయంత్రం 5 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకు 'తొలిమెట్టు' కార్యక్రమం ద్వారా 1-5వ తరగతుల విద్యార్థులు సా ధించిన ప్రగతిని ఆ గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ ఉన్నతాధి కారుల ముందు ప్రదర్శించడానికి 'పిల్లల ప్రగతి ప్రదర్శన'ను ఒక బహిరంగ కార్యక్రమంగా ని ర్వ హించారు. విద్యాశాఖ సంచాలకురాలు దే వసేన, జిల్లా కలెక్టర్ హేమంత్, అదనపు కలెక్ట రు చాహత్‌వాజ్‌పేయ్, జిల్లా విద్యాశాఖాధికా రి అశోక్, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధి సు రేశ్ ఘట్టమనేనితోపాటు నేనూ పాల్గొన్నాము. పిల్లలు ఆంగ్లంలో మాట్లాడడం, తెలుగులో రాసిన కవితలు చదువడం, పద్య పఠనం చేయడం, గణిత నాటక ప్రదర్శన, పిల్లల బాహ్య పఠన కార్యక్రమాలతో పాటు వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆశ్చర్యచకితులను చేయడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల్లో చోటుచేసుకున్న ఒక నిశ్శబ్ద విప్లవాన్ని కళ్ళకు కట్టినట్టుగా ఆవిష్కరింపచేసింది. గ్రామస్థులు, తల్లిదండ్రులు, ఎస్‌ఎంసీ. సభ్యు లు, సర్పంచ్ ఇలా అందరూ కల్సి సుమారు రెండు లక్షల ఖర్చుతో సొంతంగా తమ బడికోసం, తమ పిల్లల ప్రదర్శన కోసం ఆ గ్రామం లో నడుం బిగించారంటే, కారణం 'ప్రభుత్వ పాఠశాలల్లో' రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ఫలితమని చెప్పక తప్పదు. 'రంగయ్య' మాస్టారు లాంటి వారి కృషి ఉన్నప్పటికీ, ఇలాం టి ఎంతో మంది ఉపాధ్యాయుల కృషిని, వారి అంకిత భావాన్ని సమాజానికి తెలియచేయ డం లో తొలిమెట్టు కార్యక్రమం ప్రధానమైన ది. తొలిమెట్టు' కార్యక్రమంలో పిల్లల ప్రగతి ప్రదర్శన ఒక ముఖ్యమైన అంశం. దీన్ని ప్రతి మాసంలో 3వ శనివారం రోజు 'పీటీఎం.' స మావేశాల్లో నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 24న వి ద్యా సంవత్సరం చివరి రోజున రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి 'పిల్లల ప్రగతి ప్రదర్శన' జరపాలని, వారికి ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వాలని, రాబోయే సంవత్సరంలో పాఠశాలల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిం చి పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తారో వివరించి ఒక అర్థవంతమైన వీడ్కోలు సమావేశం ద్వారా విద్యా సంవత్సరానికి ముగింపు నివ్వాలని విద్యాశాఖ పిలుపునిచ్చింది. రాష్ట్ర వ్యాప్తం గా విద్యాశాఖాధికారులందరూ గ్రామాలకు/పాఠశాలలకు తరలివెళ్ళిన అద్భుతదృశ్యమిది. ఏప్రిల్ 22న వికారాబాదు జిల్లా 'గొట్టిముక్కల' గ్రామం పాఠశాల అనుభవం కూడా! ఆ రోజు జిల్లా విద్యాశాఖాధికారి రేణుకతోపాటు మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, స్కూల్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులతోపాటు రాష్ట్ర స్థాయి విషయ నిపుణుల బృం దం సహచరుడు వీరేశంతో కలిసి సమీక్షలో పాల్గొన్నాను. 'తొలిమెట్టు' కార్యక్రమంవల్ల పాఠశాలల్లో ఒక ఉత్సాహభరితమైన వాతావరణం నెలకొన్నదని, ఉపాధ్యాయులు మంచి ఫలితాల సాధనకు కృషి చేస్తున్నారని తెలపడం విద్యాశాఖలో 'నాణ్యతా ఉద్యమం' చాప కింద నీరులా ప్రవహిస్తున్న తీరును బయటపెట్టింది. అందరూ కలిసి స్వచ్ఛందంగా పిల్లలు నేర్చుకున్న దానిని వేసవి సెలవుల్లో మరిచిపోకుండా చేయడానికి 'వేసవి పఠన శిబిరాల'ను నిర్వహించడానికి పూనుకొన్నారు. అందుకు ప్రణాళికలు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గు ణాత్మక విద్య గురించి క్షేత్రస్థాయిలోని ఉపాధ్యాయులు, అధికారులు సమష్టిగా, స్వచ్ఛందంగా ముందుకు రావడమనేది శుభపరిణామం, అభినందనీయం కూడా!. స్తబ్ధత, నైరాశ్యంతో ఉన్నవారిలో సైతం పునరుత్తేజాన్ని, ఉత్సాహాన్ని నిం పి వారిని పిల్లల చదువుల గురించి పునరం కితులయ్యేలా చేయడంలో 'తొలిమెట్టు' విజయవంతమైందని చెప్పవచ్చు. విద్యాశాఖలోని వారిని ఒక్కతాటి మీదకు తీసుకొని రావడానికి, శాయశక్తులా, పాజిటివ్ వైఖరితో పనిచేసేలా ప్రేరేపించడానికి, ఉద్యుక్తులయ్యేలా చేయడానికి 'తొలిమెట్టు' ఒక బాట వేసిందని చెప్పక తప్పదు.

## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



సిరిసిల్ల : ఆశావర్కర్ల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మూషం రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, సీపీఐ, సీఐటీయూ నాయకులు అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

అనంతరం వారు మాట్లాడారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి(డీఎంహెచ్‌వో)సు మన్ మోహన్‌రావుకు వినతిపత్రం ఇవ్వడానికి ఆశా వర్కర్లతో కలసి వెళ్లామని, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి మీటింగ్‌లో ఉన్నారని తెలియడంతో ఆయన కోసం కార్యాలయం వద్దే గంట సేపు వేచి ఉన్నామని అన్నారు. మీటింగ్ ముగించుకొని వచ్చిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించగా తీసుకోలేదని, వినతిపత్రాన్ని ఫిర్యాదుల డబ్బాలో వేసి వెళ్లాలని అవమానించారని వాపోయారు. సిబ్బందిని పిలిపించి బయటకు నెట్టివేసేందుకు ప్రయత్నించారన్నారు.

## దళితబంధును సద్వినియోగం చేసుకోవాలి

చంపాపేట: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ నందనవనానికి చెందిన అనితకు దళితబంధు పథకం కింద మంజూరైన రూ. 10లక్షలతో ఏర్పాటు చేసిన నికిత బోటిక్, సారీస్ షాప్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితబంధు పథకం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. దళితబం ధు పథకం అనేది ఎస్సీల సాధికారిత కోసం టీఎస్ ప్రభుత్వం రూపొందించిందని అన్నారు. మంజూరైన డబ్బులతో పరిశ్రమలు, ఉపాధి, వ్యాపార మార్గాన్ని ఎంచుకొని లబ్ధిపొందాలని కోరారు.

## పశు సంపద పెంపు.. ఆదాయానికి దన్ను..

ఉట్నూర్, : వ్యవసాయంపై ఆధారపడే గిరిజన రైతులకు మరింత ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఇందులో భాగంగా ఐ టీడీఏ ఆధ్వర్యంలో . ఫలితంగా వచ్చే ఆదాయంతో గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని యోచిస్తున్నది. ఇందుకోసం విజయ డెయిరీతో ఐటీడీఏ సంయుక్తంగా ముందుకు సాగుతున్నది. పశువుల పెంపకానికి అవసరమయ్యే దాణ, గడ్డి విత్తనాలు అందిస్తూ గిరిజన రైతులకు పాడి పరిశ్రమ అభివృద్ధికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నది. ఇందుకోసం ఉమ్మడి జిల్లాలోని 30 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికచేసింది. గిరిజన రైతులకు బ ర్రెలను అందించనున్నారు. ఒక్కో గ్రామానికి కనీసం 300 లీటర్ల సేకరణ లక్ష్యంతో ముందుకు సా గుతున్నారు. మొత్తానికి గిరిజన రైతులకు ఉపాధి దొరకడంతో పాటు ఏజెన్సీలో పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడనున్నది. ఏజెన్సీలో నీటి ప్రాజెక్టులు లేనందున వర్షంపై ఆధారపడి పంటలు పండించే రైతులకు ఇది వరంగా మారనున్నది. ఏజెన్సీ ఐటీడీఏ కేంద్రమైన ఉట్నూర్‌లో పాలశీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకోసం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి స్థానిక కుమ్రంభీం ప్రాంగణంలో స్థలంతో పాటు నిధులు కేటాయించారు. పాల శీతలీకరణ కేంద్రం నిర్వహణ, ఉట్నూర్ చుట్టుపక్కల 20 గ్రామాల నుంచి కనీసం గ్రామానికి 300 లీటర్లను సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు పాల నాణ్యత ను తెలుసుకునేందుకు సుమారు రూ.8 లక్షలు వె చ్చించి 20 మిల్కో టెస్టర్లను కొనుగోలు చేసి పంపిణీ చేయనున్నారు. ఉట్నూర్ ఐటీడీఏ కేంద్రంలోని కుమ్రంభీం ప్రాంగణంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య, ఐటీడీఏ సహకారంతో పాలమిత్రలకు ఎలక్ట్రానిక్ మిల్కో టెస్టర్ వినియోగంపై శిక్షణనిచ్చారు. పాల మిత్రులు గిరిజన రైతులకు సలహాలు, సూచనలు ఇస్తూ పాల నాణ్యతకు కృషి చేయనున్నారు. వీరికి గుజరాత్ రాష్ట్రంలో విజ్ఞాన యాత్రలు నిర్వహించి పాల సేకరణను పెంచేలా పాలమిత్రలను ప్రోత్సహించనున్నారు. దాణ, పాల ఉత్పత్తి, వెన్న శాతం పెంచడం లాంటి తదితర అంశాలపై మరింత శిక్షణ ఇవ్వనున్నారు. ఆదిలాబాద్ జిల్లా



కేంద్రంలో 2021న స్థాపించిన విజయ డెయిరీ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తున్నది. రోజుకు 20వేల లీటర్ల పాల సేకరణ, పాల ప్యాకింగ్ చేస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తున్నది. కుమ్రం భీం జిల్లాలో ప్రస్తుత ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోజుకు 1000 లీట ర్ల చొప్పున పాల సేకరణతో ప్రారంభించిన పాలశీతలీకరణ కేంద్రం నేడు 1800 లీటర్ల సేకరణకు చేరుకున్నది. వీటిని స్ఫూర్తిగా తీసుకొని ఏజెన్సీలో మరో పాలశీతలీకరణ కేంద్రం ప్రారంభానికి ఏ ర్పాట్లు చేస్తున్నారు. పాలకు రోజురోజుకూ డిమాండ్ పెరగడంతో ఈ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోడానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రయత్నిస్తున్నారు. గిరిజన రైతులకు పాడి పశువులు అందించడం ద్వారా వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటికే ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వరుణ్‌రెడ్డి ద్వారా ఈ ప్రయత్నం ముందుకు సాగుతున్నది. ఉట్నూర్ కేంద్రంగా పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు ఐటీడీఏ స్థలం, నిధులు కేటాయించింది. దానికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. త్వరలో ఉట్నూర్‌లో పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు, దానికి పాలను అందించేందుకు 20 గ్రామాల్లో కనీసం 300 లీటర్ల పాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పాల మిత్రులకు రాష్ట్ర పాడి పరిశ్రమ ద్వారా శిక్షణ ఇచ్చాం. గిరిజన రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకు ఐటీడీఏ పీవో చాలా సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## పగడాల స్థావరాల రక్షణకు పరిశోధనలు

శాస్త్రవేత్తలు ఆస్ట్రేలియా పగడాల రెమ్మలను గడ్డకట్టించి వాటి లార్వాను నిల్వచేసే ప్రక్రియను కనుగొనగలిగారు. వాతావరణ మార్పుల కారణంగా పగడాల స్థావరాలు తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రక్రియ వాటి ఉనికిని రక్షించుకోడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. సముద్రపు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతుండడంతో సున్నితమైన పర్యావరణ వ్యవస్థలు అస్థిరమౌతున్నాయి. అందువల్ల పగడాల దిబ్బలను ఎలా కాపాడుకోవాలో శాస్త్రవేత్తలకు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడేళ్లలో లా నినా తీవ్ర వాతావరణ ప్రభావంతో పగడాల స్థావరాలు నాలుగు సార్లు తమ రంగును ఉనికిని కోల్పోయాయి. గడ్డకట్టించే క్రయోజెనిక్ ప్రక్రియ వల్ల గడ్డ కట్టిన పగడాల రెమ్మలను నిల్వ చేసుకోవచ్చు. తిరిగి వాటిని ప్రవేశ పెట్టవచ్చు. కానీ ప్రస్తుత ప్రక్రియలో లేజర్స్ వంటి అత్యంత ఆధునిక శాస్త్ర సాంకేతికత చాలా అవసరం. అయితే శాస్త్రవేత్తలు క్రయోమెష్ విధానంలో చాలా తక్కువ వ్యయంతో పగడాల స్థావరాలను భద్రపర్చవచ్చుని చెబుతున్నారు. క్రయోమెష్ అంటే కృత్రిమంగా జాలిని తయారు చేయడం. ఈ మెష్ సాంకేతిక ప్రక్రియను యూనివర్శిటీ ఆఫ్ మిన్నెసోటా కు చెందిన కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ శాస్త్రవేత్తలు కనుగొన్నారు. పగడాల రెమ్మలపై మొట్టమొదటిసారి పిహెచ్‌డి విద్యార్థి నికొలాస్ జుకోవిచ్ ప్రయోగించారు. ఈ సాంకేతిక విధానం మైనస్ 320.8 డిగ్రీల ఫారన్ హీట్‌లో పగడాల లార్వాను భద్రపరచవచ్చునని పరిశోధకులు వివరిస్తున్నారు. పగడాల స్థావరాల నుంచి సేకరించిన పగడపు పురుగుపై డిసెంబర్‌లో చేపట్టిన ప్రయోగాల్లో ఆస్ట్రేలియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ సైన్సెస్ (ఎఐఎంఎస్)లో క్రయోమెష్ ప్రక్రియ ద్వారా పగడాల లార్వాను భద్రపర్చ గలిగారు.




ఇది సంక్షిప్త వార్షిక వ్యాప్తితో సమానంగా నిరూపించింది. జీవ వైవిధ్య పగడాల పురుగును సేకరించ గలిగితే భవిష్యత్తులో నిజంగా పగడాల స్థావరాలను, లార్వాలను తిరిగి సజీవంగా పునరుద్ధరించుకోగల సాధనాలను కలిగి ఉంటామని స్మిత్ సొనియన్ నేషనల్ జూ సీనియర్‌రీసెర్చి సైంటిస్టు మేరీ హెగెడోర్న్ పేర్కొన్నారు. ఈ సాంకేతికత భవిష్యత్తులో పగడాల స్థావరాల పునరుద్ధరణకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. క్రయోమెష్ ప్రక్రియను గతంతో హవాయిన్ పగడాల స్థావరాలపై ప్రయోగించారు. అయితే ఇందులో భారీ రకం పగడాల రెమ్మలపై ఈ ప్రయోగం ఫలించలేదు. అయితే ఆస్ట్రేలియా లోని "గ్రేట్ బారియర్ రీఫ్ కోరల్ " ( భారీ పగడాల రెమ్మలు) పై ప్రయోగాలు కొనసాగిస్తున్నారు. ఈ టెక్నాలజీ జలచర ప్రపంచానికి పునరుజ్జీవం కలిగిస్తుందని ఆశిస్తున్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా బియ్యం కొరత!



ప్రపంచ దేశాల్లో సామ్రాజ్యవాదులు సృష్టించిన సరళీకరణ, ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వలన సంపద కేంద్రీకరణ పెరిగి ధనిక, పేద వ్యత్యాసాలు తీవ్ర రూపం దాల్చింది. వెనుకబడిన దేశాల్లోని పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం ఆహార పంటలను నియంత్రించడం వలన ఆహార ధాన్యాల కొరత ఏర్పడి, ప్రపంచ మార్కెట్‌లో వాటి ధరలు పెరగడం వలన పేదలు ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో ఆహారం కోసం ప్రజలు అత్యధికంగా ఉపయోగించేది బియ్యం. వ్యవసాయం కార్పొరేట్ల సంస్థల పరం కావడం వలన ఆహార ధాన్యం ఉత్పత్తులు తగ్గి బియ్యం కొరత ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడుతున్నది. ఈ సంవత్సరం బియ్యం కొరత తీవ్ర రూపం దాల్చనుందని అనేక సంస్థలు తెలియజేస్తున్నాయి. గడచిన 20 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ సంవత్సరం ప్రపంచ మార్కెట్‌లో బియ్యం తగ్గుదల ఏర్పడుతుందని ఫిచ్ సొల్యూషన్స్ సంస్థ పేర్కొంది. 2003- 04 సంవత్సరంలో 18.6 మిలియన్ టన్నుల బియ్యం కొరత ఏర్పడగా, 2022 -23లో 8.6 మిలియన్ టన్నుల లోటు నమోదు కానున్నది. బియ్యం కొరత వలన డిమాండ్ పెరిగి ధర ఆకాశాన్ని అంటుతుంది. ఫలితంగా ఆసియా ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ప్రకారం 2022 ఫిబ్రవరి నాటికి సంవత్సరానికి ఆహార పంటల ధరలు 20% పెరిగాయి. ఆసియా పసిఫిక్ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికానున్నారు. ప్రపంచ మొత్తం మీద చూస్తే 90% బియ్యాన్ని ఈ ప్రాంతం ప్రజలే వినియోగిస్తున్నారు. ప్రస్తుతం పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా బియ్యం ధరలు పెరిగాయని ఫిచ్ సొల్యూసన్‌కి చెందిన ఛార్లెస్ హార్ట్ అనే కమోడిటీ ఎక్స్‌ఫర్ట్ చెప్పారు. ఇవే ధరలు వచ్చే సంవత్సరం కూడా కొనసాగుతాయని ఈ సంస్థ రూపొందించిన కంట్రీ రిస్క్ అండ్ ఇండస్ట్రీ రీసెర్చ్ రిపోర్టు హెచ్చరిక చేసింది. చైనా, పాకిస్థాన్ వంటి వరి ధాన్యం పండించే దేశాల్లో కరవు, వాతావరణ ప్రతికూలత కారణంగా ధాన్యం ఉత్పత్తి పడిపోయింది. అమెరికా, యూరప్‌లలో ఉత్పత్తి కూడా తగ్గింది. ఉక్రెయిన్ యుద్ధం కూడా బియ్యం ఉత్పత్తి తగ్గటానికి ఒక కారణం. చైనాతో పాటు ఫ్రాన్స్, జర్మనీ, రష్యాలో గత 20 ఏళ్ళలో ఎప్పుడూ లేనంత కరవు ఏర్పడింది. ప్రపంచంలో బియ్యం ఎక్కువగా ఎగుమతి చేసే భారత దేశంలో వరిసాగు తగ్గుతూ వస్తున్నది. 2021లో 267.05 హెక్టార్లలో వరి సేద్యం కాగా, 2022లో 231.59 లక్షల హెక్టార్లలో మాత్రమే సేద్యం జరిగింది. హెక్టార్లు సాగు తగ్గుదలగా ఉంది. ప్రధాని మోడీ ప్రభుత్వం వ్యవసాయాన్ని నష్టంగా మార్చి రైతుల భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలు అమలు జరపడమే.

## పసి ప్రాణం.. సంరక్షణే ప్రధానం



భైంసా: భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ఇందులో పిల్లల వైద్యులు ప్ర త్యేకంగా ఉంటూ శిశువులకు వైద్య పరీక్షలు అం దిస్తున్నారు. గతంలో భైంసా పట్టణం లో పిల్లల కు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ప్రైవేట్ దవాఖానల్లో టోకెన్లు తీసుకొని సాయంత్రం వరకు క్యూ లో వేచి ఉండే పరిస్థితి ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ప్ర త్యేక చొరవతో ప్రభుత్వ ఏరియా దవాఖానలోనే శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రసవాలు చేయడంతో పాటు నవజాత శిశువులు, చిన్నారులకు ప్రత్యేక డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు. శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్‌ఎన్‌సీయూ నవజాత శిశువుల పాలిట వరంగా మారింది. కార్పొరేట్ దవాఖానల్లో వేలకు వేలు వెచ్చించినా లభించని వైద్యం ఈ ప్రభుత్వ ఏరి యా దవాఖానలో ఉచితంగా అందుతున్నది. ఒకేసారి 10-15 మంది శిశువులకు వైద్యం అందించేలా పరికరాలు అందుబాటులో ఉన్నా యి. ప్రధానంగా నవజాత శిశువులు ఉమ్మనీరు మింగినా, ఊపిరి సరిగ్గా తీసుకోకపోయినా, ఎక్కువ బరువుతో పుట్టినా, ఊపిరితిత్తుల సమస్య తలెత్తినా ఇక్కడ చికిత్స అందిస్తున్నారు. పుట్టిన శిశువు ఉష్ణోగ్రతను సాధారణం చేయడానికి, హైడ్రోథెరపీ యూనిట్లతో కామెర్లు వంటి వాటిని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీనికితోడు చిన్నారుల్లో ఉష్ణోగ్రతలు నియంత్రించడానికి రేడియెంట్‌వార్మర్‌ను సైతం ఉపయోగిస్తున్నారు. నవజాత శిశువులతో పాటు చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో పట్టణంలోని ఏరియా దవాఖానలో ముథోల్ నియోజకవవర్గంలోని ఆయా మండలాలకు చెందిన గ్రామాల ప్రజలే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం వచ్చి ఇక్కడ సేవలు అందిపుచ్చుకుంటున్నారు. ఈ కేర్ సెంటర్‌లో, దవాఖానలో డాక్టర్లు విజయానంద్, అనిల్, ఇతర సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారు. పిల్లలకు ఏ సమయంలో ఆపద వచ్చినా క్షణాల్లో స్పందిస్తూ దగ్గరుండి చూసుకుంటూ వైద్యం అందిస్తున్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశువుల కోసం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం 10-15 మంది నవజాత శిశువులకు ఏకకాలంలో వైద్య సేవలు అందిస్తున్నాం. ఎస్‌ఎన్‌సీయూ కేర్ సెంటర్ ద్వారా అందించే సేవలకు ప్రైవేట్ దవాఖానల్లో అయితే భారీగా ఖర్చవుతుంది. కానీ ఇక్కడ ఉచితంగా సేవలందిస్తున్నాం.

## కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవాలి

సూర్యాపేట : జిల్లాలో పరిపాలనా సౌలభ్యం కోసం అన్ని శాఖల అధికా రులు, సిబ్బంది కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. కలెక్టర్‌లో అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత్‌కేశవ్‌తో కలిసి అధికారులకు

ల్యాప్‌ట్యాపలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్‌లో పేపర్ రహిత పాలన కొనసాగుతోందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు.



# బృహత్ ప్రణాళిక ముసాయిదాపై ఆందోళన..



నిర్మల్ :ఇప్పటికీ 30 ఏళ్లు దాటింది. నిబంధనల ప్రకారం 15 ఏళ్లకోసారి మాస్టర్‌ప్లాన్ రివైజ్డ్ చేయాల్సి ఉన్నా.. ఈ విధానం అమలు కాలేదు. పాదతే అమలు అవుతోంది."ప్రస్తుతం జిల్లా కేంద్రమైన నిర్మల్ పట్టణ మాస్టర్‌ప్లాన్ ముసాయిదాపై చర్చ జరగుతోంది. ముసాయిదాలో ప్రతిపాదించిన జోన్లపై కొంతమంది రైతులు, ప్రజల నుంచి నిరసన వ్యక్తమవుతోంది. ఇప్పటికే దాదాపు వందకుపైగా అభ్యంతరాలు వచ్చాయి. వీటిన్నంటికీ పరిగణలోకి తీసుకుంటామని 'పుర' పాలకులు, అధికారులు స్పష్టం చేస్తున్నా.. వారిలో అయోమయం నెలకొంది. కామారెడ్డి, జగిత్యాల పట్టణాల కొత్త మాస్టర్‌ప్లాన్ ముసాయిదా అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. పట్టణంలోని మంజులాపూర్ శివారు ప్రాంతంతోపాటు కంచెరోని చెరువు కింద భూములను పరిశ్రమల జోన్‌గా ప్రతిపాదించారు. ప్రధాన రహదారికి దూరంలో ఉన్న ఈ భూములను పరిశ్రమల జోన్ ఎలా పెడతారంటూ రైతులు వ్యతిరేకించడంతోపాటు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వీటి మార్పు చేయిస్తామని 'పుర' పాలకులు, అధికారులు హామీ ఇచ్చారు. పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్ : జిల్లా కేంద్రం శివారు ప్రాంతమై బంగల్‌పేట్ సమీపంలో ప్రతిపాదించారు. నిబంధనల ప్రకారం నివాస, వాణిజ్య భవనాలు, లేఅవుట్లకు అనుమతి ఇవ్వరు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే ఉంటుంది. వాస్తవానికి బంగల్‌పేట్ సమీపంలో ఇళ్లు ఉన్నాయి. దీనికి కొద్ది దూరంలోనే నూతన కలెక్టరేట్ నిర్మాణం జరుగుతోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతంలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారంతా ఆందోళన చెందుతున్నారు. సిద్ధాపూర్ ప్రాంతంలో సర్వే నెంబర్లు 131 నుంచి 139 వరకు, 146, 171, 172, 173, 225, 229లను ఇందులో చేర్చారు. ఈ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు అయోమయంలో పడ్డారు. ఈ సర్వే నంబర్లను మాస్టర్‌ప్లాన్ నుంచి తొలగించి రెసిడెన్షియల్ జోన్‌గా చేయాలని అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. బంగల్‌పేట్ చెరువు సమీపంలో ప్రతిపాదించారు. ఈ జోన్ పరిధిలో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వరు. గ్రీన్ జోన్‌గా చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఆ ప్రాంత రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ దరఖాస్తులు అందజేశారు.పట్టణంలోని బంగల్‌పేట్ చెరువు కట్ట కిందిభాగం నుంచి వ్యవసాయ భూముల మీదుగా విశ్వనాథ్‌పేట్‌లోని పాత జాతీయ రహదారి-7 వరకు వంద అడుగుల రోడ్డును మాస్టర్‌ప్లాన్ ముసాయిదాలో ప్రతిపాదించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బంగల్‌పేట్ చెరువు కట్ట మీదుగా విశ్వనాథ్‌పేట్ వరకు ఓ రోడ్డు ఉన్నా.. దానిని వెడల్పు చేయకుండా ప్రతిపాదించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నిస్తున్నారు. గతంలో పట్టణ సమీపంలోని సోఫినగర్, వెంకటాపూర్ శివారు ప్రాంతాలు పరిశ్రమల జోన్ పరిధిలో ఉండటంతో అక్కడ ఇళ్లు, భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వలేదు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొత్త మాస్టర్‌ప్లాన్‌లో రెసిడెన్షియల్ జోన్‌గా మార్చాలని కోరుతున్నారు.

# బిడ్డను బడికి పంపే ముందు..

రమ్య కూతురు స్వప్నకు మూడేళ్లు. తను ఈ ఏడాది స్కూలుకు పంపించాలని రమ్య సిద్ధమవుతోంది. 'స్పష్టంగా మాటలే రాని పిల్ల వేగంగా అక్షరాలు నేర్చుకోగలదా?' అని తెగ ఆందోళన పడుతోంది. 'అనవసర భయాలు పెట్టుకోవద్దు. ముందు స్కూలుకు పంపించు. అన్నీ అక్కడే నేర్చుకుంటుంది' అని రమ్య భర్త పదేపదే రమ్యపై కేకలు వేస్తున్నాడు. ఈ బాధ, ఆందోళన రమ్య ఒక్కదానిదే కాదు, మొట్టమొదటిసారి పిల్లలను స్కూలుకు పంపే చాలామంది తల్లిదండ్రులది. స్కూలుకు పంపే ముందే పిల్లలకు అక్షరాలపై అవగాహన కల్పిస్తే వారు తొందరగా స్కూల్లో రాణిస్తారని నిపుణులు చెబుతున్నారు. మీ చిన్నారుల్లో అక్షరాల పట్ల అవగాహన రావటానికి ఇంట్లోనే చిన్న చిన్న పనులు చేస్తే సరిపోతుంది. శబ్దాలను గుర్తించడం, కొంతమంది పిల్లలు గడగడ మాట్లాడుతూ మధ్యమధ్యలో కొన్ని అక్షరాలను తప్పుగా పలుకుతుంటా



రు. అక్షరాలను గుర్తించడంలో వాటి శబ్దాన్ని గుర్తు పెట్టుకోవడం చాలా ముఖ్యం. అందుకని పిల్లలు తప్పుగా పలికే శబ్దాలను గుర్తించి, సరైనవాటిని నేర్పించాలి. కొంతమంది తల్లిదండ్రులు పిల్లల ముద్దుముద్దు మాటలకు సంబరపడిపోతూ పొరబాట్లను సరిచేయరు.


# సరిహద్దుల్లో నిఘాను పటిష్ఠం చేయాలి



మఠంపల్లి, : మట్టపల్లిలోని అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద నిఘా పటిష్ఠం చేయాలని, ఇక్కడ విధులు నిర్వహించే సిబ్బంది వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. మట్టపల్లి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పరిశీలనకు వచ్చిన ఎస్పీ ఆకస్మికంగా మట్టపల్లి కృష్ణానదీ వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏపీ నుంచి వచ్చే వాహనాలు, బైకులు, ప్రయాణీకులపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. వరి ధాన్యం లోడుతో వాహనాలను అనుమతులు లేకుండా తెలంగాణలోకి రానివద్దని ఆదేశాలు ఇచ్చారు. రాత్రిపగుళ్లు తెలుగు రాష్ట్రాలకు వచ్చే ప్రయాణీకులు, వాహనాలను తనిఖీ చేసి అక్రమ రవాణాను అరికట్టాలని, నిరంతరం నిఘా పెంచాలన్నారు. విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం చేసిన, డ్యూటీలో ఉన్నవారిపై అక్రమ వసూళ్ల ఆరోపణలు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ వెంట కోదాడ డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, హుజూర్‌నగర్, కోదాడ సీఐలు రామలింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, మఠంపల్లి ఎస్ఐ ఇరుగురవిలు ఉన్నారు.

# అటకెక్కిన పాడి గేదెల పంపిణీ పథకం

హనుమకొండ,: ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాడి గేదెల పంపిణీ పథకం అటకెక్కింది. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆశించిన పాడి రైతులకు చివరకు నిరాశే మిగిలింది. కొంత మందికి మాత్రమే సబ్సిడీపై పాడిగేదెలను అందచేసి మిగతా వారికి మొండి చేయిచూపారు. పాడి గేదెల కోసం డీడీలు కట్టి కూడా పడిగాపులు పడుతున్నారు. మరో వైపు కొత్త డీడీలను తీసుకోకపోవడంతో మిగిలిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాడి రైతులకు రూ.800 కోట్ల వ్యయంతో 2లక్షల గెదేలను పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. పాల ఉత్పత్తి వ్యాపారంలో ఉన్న రైతుల ఆదాయాన్ని ఈ పథకం పెంచుతుందని అందరూ భావించారు. కానీ ఆచరణలోనే పథకం అమ లులో పూర్తిగా విఫలమైంది. ఈ గేదెల పంపిణీ పథకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించారు. అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారు. సబ్సిడీపోను తమ వంతు వాటా మొత్తాన్ని డీడీల ద్వారా చెల్లించారు. 2018 ఆగస్టు 1 నుంచి పాడి గేదెల పంపిణీ పథకం ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో 5.15 లక్షల వరకు ఆవులు, పాడిగేదెలు ఉన్నాయి. ఉమ్మడి వ్యాప్తంగా పాల ఉత్ప త్తి జీవనాధారంగా బతుకుతున్న వారు 3.50 లక్షల మంది వరకు ఉన్నారు. వరంగల్, జనగామ, మహబూ బాబాద్ జిల్లాలో పాడి రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు. హను మకొండ జిల్లాలోని భీమదేవరపల్లి, దామెర, ఆత్మకూరు మండలాల్లో కూడా పాల ఉత్పత్తిదారులు ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా మొదటి నుంచి వర్షాధార ప్రాంతమైన జనగామ జిల్లాలోని చాలామంది రైతులు పాల ఉత్పత్తిని ఉపాధిగా మలచుకొని జీవిస్తున్నారు. జిల్లా కేంద్రాలకు సమీపంలోని పాడి రైతులు పాలను నేరుగా హొటళ్లకు, గృహాలకు సరఫరా చేస్తున్నారు. దూర ప్రాంతాల్లోని రైతు లు సంఘాలకు పోస్తున్నారు. ఇంటింటికీ తిరిగి పాలు పోస్తే సంఘాలకు పోసినదానికన్నా ఎక్కువ లాభం ఉంటుంది. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తిని పెంచడం ద్వారా పాడి రైతుల ఆర్థికాభ్యున్నతికి తోడ్పాటును అందిచేందుకు ప్రభుత్వం ఈ పాడి గేదెల పంపి ణీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒక్కో పాడి గేదె కొనుగోలుకు సుమారు రూ. 80వేలు ఖర్చు వుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 75 శాతం రాయితీ ఇవ్వగా మిగతా రూ.20వేలను లబ్ధిదా రుడు తనవాటాగా ముందుగానే డీడీ తీసి ఇవ్వాలి. మిగిలిన రైతులకు 50 శాతం రాయితీ ఉండగా రూ.40వేలను ముం దుగానే చెల్లించాలి. అనంత రం పశు సంవర్ధకశాఖ అధికా రులు లబ్ధిదారులను వివిధ రాష్ట్రాలకు తీసుకువెళ్లి వారు ఎంపిక చేసుకున్న గేదెలు లేదా ఆవులను తీసుకొని వస్తారు.ఈ పథకం కింద 82,472 మంది లబ్ధిదారుల గుర్తించారు. వారి చేత డీడీలు కట్టించారు. ఇందులో సగం మందికి కూడా గేదెలను పంపిణీ చేయలేదు. వీరంతా పశు సంవర్ధక శాఖ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరు గుతున్నారు. ఈ పథకం కింద సంఘాల్లో సభ్యులైనవారిని మాత్రమే లబ్ధిదారులుగా గుర్తించారు. సభ్యులుకానివారు, ఇంటింటికి తిరిగి పాలు అమ్ముకునేవారిని గుర్తించకపోవ డంతో వారు నిరాశకు గురయ్యారు. ఒకటీ రెండు పాడి గేదెలు, అవులను పెంచుకొని ఇంటింటికీ తిరిగి అమ్ముకునే తమను విస్మరించడం ఏ మాత్రం తగదని వారంటున్నారు. ఈపథకం కింద తమను కూడా ఆదుకోవాలని కోరుతున్నారు. గతంలో పథకం కింద అర్హులైనవారి నుంచి డీడీలు తీసుకున్న అదికారులు, అర్హులైన కొత్తవారి నుంచి డీడీలను స్వీకరిం చడం లేదు. పాతవారే చాలామంది మిగిలి ఉండడంతో కొత్తవారికి అవకాశం ఇవ్వడానికి అధికారులు సుముఖత వ్యక్తం చేయడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. పాడి గేదల పథకం అమలులో ఇబ్బం దులు ఎదురవటం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు కాకపోవడానికి కారణంగా



చెబుతున్నారు. ఇతర రాష్ట్రాల గేదెలు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక సరైన పాలదిగుబడిని ఇవ్వటం లేదు. ఈనేపథ్యంలో స్థాని కంగానే పాడి గేదెలను కొనుగోలు చేసేలా అనుమతించాన్న లబ్ధిదారుల విన్నపాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన వాటిల్లో వయసు మీరినవి, నాణ్యతమైన సంతతి కానివి తక్కువ పాలఉత్పత్తి సామర్థ్యం కలిగినవి కూడా తీసుకువచ్చారనే విమర్శలున్నాయి. స్థానిక జాతి గేదెలు ఇక్కడి వాతావరణ పరిస్థితులను తట్టుకోవడం, మందలో తోలిన ఎలాంటి ఇబ్బంది ఉండదు.

# ఆధార్ వెరిఫికేషన్‌కు 22 సంస్థలకు అనుమతి

దేశంలో 22 ఆర్థిక సంస్థలకు ఆధార్ వెరిఫికేషన్‌కు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ సంస్థలకు చెందిన కస్టమర్లు, లద్దిదారుల వివరాలను ఆధార్ కార్డుతో వెరిఫికేషన్ చేసుకునేందుకు అనమతి ఇస్తూ ఆర్థిక శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సంస్థలన్నీ ఇప్పటికే కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఇవన్నీ ప్రివెన్షన్ ఆఫ్ మనీ లెండరింగ్ యాక్ట్ (పీఎంఎల్‌ఏ) కింద నమోదై ఉన్నాయి. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్, మహీంద్రా రూరల్ హౌస్సింగ్ ఫైనాన్స్, హీరో ఫిన్‌కార్ప్ వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి. ఈ సంస్థలు వెరిఫికేషన్‌కు పాస్‌పోర్టు తో పాటు కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన ఇతర గుర్తింపులతో పాటు ఆధార్ ఆధారిత వెరిఫికేషన్ కూడా చేసుకునే వెసులుబాటు కలిగింది.



# అక్రమాలు అనేకం.. కూల్చివేతలు స్వల్పం

మంచిర్యాల:మంచిర్యాల జిల్లాలో లే అవుట్ లేకుండా అనేక వెంచర్లు వెలుస్తున్నాయి. పురపాలక చట్టం 2019లోని 172 (16) ప్రకారం ఇలాంటి కొత్త ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదు. ఈ చట్టంలోని నిబంధనలు అడ్డు వస్తుండటంతో అక్రమార్కులు కొత్తదార్లు వెదుకుతున్నారు. ముందుగా రెండు, మూడు గుంటల వ్యవసాయ భూమి కింద వెంచర్లను విడగొట్టి ముందుగా ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నారు. ఆ తర్వాత నాలా కింద మార్పు చేసుకుని, మరోసారి రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుని టీఎస్ బీపాస్ పోర్టల్ నుంచి అనుమతి కోరుతున్నారు. ఈ తరహాలో మంచిర్యాల, నస్పూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి పురపాలికల పరిధిలోని శివారు గ్రామాల్లో అక్రమ లే అవుట్లు ఏర్పాటవుతున్నాయి. వీటిపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆయా పురపాలక సంఘాల కమిషనర్లు కొత్తప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయరాదంటూ మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్‌కు లేఖలు రాశారు. దీంతో నాలుగైదు రోజుల కింద నుంచి కొత్త రిజిస్ట్రేషన్లు నిలిచి పోయాయి. . నస్పూర్ పట్టణంలో జిల్లా పాలనాధికారి కార్యాలయం నిర్మిస్తుండగా, జిల్లా కోర్టు తదితర ఇతర ముఖ్యమైన భవనాలు ఇక్కడే ఏర్పాటు చేయనున్నారు. మంచిర్యాల పట్టణశివారు ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు కొరత ఉండటంతో, స్థిరాస్తి వ్యాపారుల కన్ను ప్రధానంగా నస్పూర్‌పైనే ఉంది. నెల, రెండు నెలల వ్యవధిలోనే దాదాపు పదికిపైగా అక్రమ వెంచర్లు వెలిశాయి. అనుమతులు



లేకుండా వెలిసే ఈ వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేస్తే, కొనుగోలుదారులు నష్టపోవాల్సి ఉంటుంది. అయినా అక్రమార్కులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పురపాలికలోని ఒక సర్వే నంబరులో గృహ నిర్మాణం అనుమతి కోసం టీఎస్ బీపాస్‌లో అర్హుడైన ఒక మాజీ కార్మికుడు దరఖాస్తు చేసుకున్నారు. అభ్యంతరాలు లేకున్నా.. మున్సిపల్ అధికారి ఒకరు సర్వే నంబరుపై కోర్టు కేసు ఉందని తాత్సారం చేశారు. వాస్తవానికి ఆ సర్వే నంబరులోని మొత్తం భూమిలో 1.27 ఎకరాల భూమితోపాటు, మరో ప్లాటుపై కేసు ఉంది. దీన్ని సాకుగా చూపి ఆ అధికారి మామూలు స్వీకరించాకగానీ అనుమతి ఇవ్వలేదు. అనుమతులు ఇవ్వాల్సిన వాటికి ఇవ్వని అధికారులు, అక్రమ నిర్మాణాలను ఎలా వదిలేస్తున్నారో చెప్పడానికి పై ఉదాహరణ ఒక్కటి చాలు.

# సంఘాల పేరు.. వ్యాపారం జోరు!

ఆదిలాబాద్ : పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ కల్యాణ మండపం ఓ ఉద్యోగ సంఘానికి చెందినది. శుభకార్యాలకు అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నా.. వ్యాపార రుసుము చెల్లించడం లేదని బల్దియా సిబ్బంది స్పష్టం చేశారు. ఓ కుల సంఘానికి సంబంధించిన స్థలంలో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించారు. దీనికి సంబంధించి ఏటా ఆస్తి పన్ను రూ.17,608 చెల్లిస్తున్నారు. కానీ ఈ మండపానికి వ్యాపార రుసుము చెల్లించడం లేదు. జిల్లా కేంద్రంలో తోపుడు బండిపై వ్యాపారం చేసే నిరుపేదలు సైతం ప్రతిరోజూ బల్దియాకు తైబజారు పేరిట రూ.10 చెల్లిస్తున్నారు. కానీ కొన్ని కల్యాణమండపాల వారు మాత్రం నయా పైసా చెల్లించకుండా యథేచ్ఛగా వ్యాపారం చేస్తున్నారు. ఆయా సంఘాలకు చెందిన కల్యాణ మండపాలను అద్దెకు ఇచ్చి ఏటా రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారు. సామాన్యులు ట్రేడ్ అనుమతులు తీసుకోకుంటే ఒత్తిడి చేసే బల్దియా అధికారులు వారి జోలికి వెళ్లడంలేదు. ఉద్యోగ, కుల సంఘాల వారు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వారి సాధకబాధకాలు చర్చించుకునేందుకు అవసరమైన సంఘ భవనాల కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తుందన్న విషయం తెలిసిందే. ఆదిలాబాద్ పట్టణంలో ఆయా సంఘాలకు చెందిన స్థలాలు ప్రస్తుతం రూ.వందల కోట్ల విలువ చేస్తాయి. అయితే వాటి యాజమాన్యాలు సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు ఆ స్థలాలను వ్యాపారపరంగా వినియోగిస్తున్నాయి. అనుమతి లేకున్నా కల్యాణ మండపాలను నిర్మించి శుభకార్యాల నిమిత్తం అద్దెకు ఇస్తున్నారు. కొన్ని సంఘాల వారు ఇతరులతో ఏటా కొంత మొత్తానికి ఒప్పందం చేసుకుని లీజుకు ఇచ్చేశారు. ఫంక్షన్ హాలును బట్టి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారు. ఇలా ఏటా దాదాపు రూ.20 లక్షలకు పైనే ఆర్జిస్తుండటం గమనార్హం. బల్దియా పరిధిలో ఆస్తులున్న వారు తప్పకుండా ఏటా ఆస్తి పన్ను చెల్లించాల్సి ఉంటుంది.


# చిన్న పరిశ్రమలకు గడ్డుకాలం

హైదరాబాద్ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) గడ్డ కాలాన్ని ఎదుర్కొంటున్నాయి. చిన్న పరిశ్రమలను పెద్ద మనస్సుతో చూస్తున్నామని.. భారీగా ప్రోత్సాహకాలు ఇస్తున్నామని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మిగులుతోన్నాయి. వెంటాడుతోన్న మందగమనం భయాందోళనలు, ఆర్థిక ఇబ్బందులకు తోడు ప్రభుత్వ ప్రోత్సాహకాలు నిరాశజనకంగా ఉండటంతో వేలాది సంస్థలు మూత పడుతున్నాయి. దేశంలో 6.3 కోట్లకు పైగా మంది ఎంఎస్ఎంఈలపై ఆధారపడి జీవిస్తున్నారు. జీడీపీలో ఈ రంగం దాదాపు 33 శాతం మద్దతును అందిస్తోంది. దేశంలోని మొత్తం శ్రామికశక్తిలో 23 శాతం మందికి ఉపాధిని కల్పిస్తోంది. ఇంత ప్రాధాన్యత కలిగిన ఎంఎస్ఎంఈలకు చేయూత నివ్వకుండా కేంద్ర ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తోందని పలు గణంకాలు స్పష్టం చేస్తున్నాయి.ఎంఎస్ఎంఈల రిజిస్ట్రేషన్, ఆర్థిక మద్దతును అందించడానికి వీలుగా కేంద్రం 2020 జులైలో ఉద్యమ్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఇది ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ), వస్తు సేవల పన్ను నెట్‌వర్క్ (జీఎస్టీఎన్)తోనూ అనుసంధానమై ఉంటుంది. ఉద్యమ్ పోర్టల్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దేశంలో దాదాపు 73,576 ఎంఎస్ఎంఈలు తమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసుకున్నాయి. ఈ విషయాన్ని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) శాఖ సహాయ మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ ఇటీవల స్వయంగా




రాజ్యసభకు లిఖితపూర్వంగా తెలిపారు.మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. మొత్తం 1,57,89,528 ఎంఎస్ఎంఈలు పోర్టల్‌లో నమోదయ్యాయి. ఇందులో దాదాపు 1,52,18,776 యూనిట్లు సూక్ష్మ, 4,60,858 చిన్న, 41,078 మధ్య తరహా పరిశ్రమలు ఉన్నాయి. ఇందులో రిజిస్టర్ అయిన ఆయా సంస్థలు కోట్లాది మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. ఎక్కువగా తయారీ, సేవా రంగాల్లోని సంస్థలు ఉన్నాయి. ఇవి మూలధన లభ్యత సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఉద్యమ్ పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ల ఉపసంహరణలు ఆందోళన కలిగించే అంశమని భారత ఎంఎస్ఎంఈ ఫోరమ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు చిన్న సంస్థలను తొక్కేస్తున్నాయని, ప్రమాదపుటంచునకు నెట్టివేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలసీలు పెద్ద కంపెనీలకే అనుకూలంగా ఉన్నాయన్నారు. యూనిట్లు, యాజమాన్యంలో మార్పునకు తోడు ప్రభుత్వం నుంచి పెద్ద ప్రయోజనాలు లేకపోవడంతో అనేక సంస్థలు తమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసుకుంటున్నాయని ప్రైమస్ పార్ట్‌నర్స్ క్షోఫౌండర్ కనిష్క మహేశ్వరి పేర్కొన్నారు. సమస్యలను గుర్తించి ఈ రంగాన్ని అభివృద్ధి చేయడానికి నిర్దిష్ట జోక్యం చాలా అవసరమన్నారు. ఎంఎస్ఎంఈలు

# వ్యక్తులపై నిఘా పెంపునకు నాట్‌గ్రిడ్ సిద్ధం



న్యూఢిల్లీ : విమానాశ్రయాలు, రైల్వేలు, పాన్ రికార్డులు, బ్యాంకులు, పాస్‌పోర్టులు, క్రైమ్, క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (సిసిటిఎన్ఎస్), టెలికం సర్వీస్ ప్రొవైడర్లు, వాహనాల రిజిస్ట్రేషన్ డేటా, జాతీయ జనాభా పట్టిక (ఎన్‌పిఆర్), ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ (ఒఎస్ఐఎన్‌టి), కార్పొరేట్ వివరాలు, ఇలా మరే ఇతర వివరాలైనా సరే, రియల్ టైమ్ సమాచారాన్ని అందించడం ద్వారా వ్యక్తుల, ఇతర సంస్థలపై నిఘాను పెంచడానికి జాతీయ ఇంటెలిజెన్స్ గ్రిడ్ (నాట్‌గ్రిడ్) సిద్ధంగా వుందని హిందూ దినపత్రిక తన వార్తా కథనంలో పేర్కొంది. కేంద్ర హౌం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నాట్‌గ్రిడ్ అభివృద్ధిపరిచిన కేంద్రీకృత డేటాబేస్, ఆర్థిక, ప్రభుత్వ వ్యవహారాలకు చెందిన ఒక వ్యక్తి లేదాకంపెనీ యొక్క అన్ని డిజిటల్ వివరాలను తీసుకుంటుంది, ఎక్కడన్నా అనుమానాస్పద లావాదేవీలను గుర్తించగల లక్షణాన్ని కూడా ఇది అంతర్గతంగా కలిగివుందని ఆ వార్తాపత్రిక పేర్కొంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**